


'దేవుడంటే భయం లేదు, భక్తులంటే గౌరవం లేదు


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక

ప్రచురణ:కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 356 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, బుధవారం 11-02-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




మా సహనాన్ని పిరికితనంగా భావించొద్దు

### బోలేబాబా సంస్థకు అనుమతి ఇచ్చింది

# మీ ప్రభుత్వం కాదా?

### హెరిటేజ్ పెరుగు నాసిరకం.. నెయ్యిపై నారా ఆరోపణలు?

ముఖ్యమంత్రి చంద్రబాబు.. దేవుడిని అడ్డుపెట్టుకుని కుట్రలో అబద్దాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి.

బరితెగించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూనే ఉన్నారని అన్నారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు.. దేవుడిని అడ్డుపెట్టుకుని కుట్రలో అబద్దాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మిగతా 2లో

### 7,514 మంది ఉద్యోగులకు ప్రమోషన్లు, 20 ఫిబ్రవరి లోపు

# ఎంప్యానెల్ పూర్తి లక్ష్యం

**RTC పై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమీక్ష.**

RTC లో వివిధ విభాగాల్లో 7,673 పోస్టుల భర్తీకి ప్రభుత్వ అనుమతిపై ప్రతిపాదన

వివిధ విభాగాల్లో 7,673 పోస్టుల భర్తీకి ప్రభుత్వ అనుమతి కోరనున్నట్లు అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సచివాలయంలోని తన ఛాంబర్లో APSRTCలోని పలు అంశాలపై సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు.



రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సచివాలయంలోని తన ఛాంబర్లో APSRTCలోని పలు అంశాలపై మిగతా 2లో

### మీరే డిసైడ్ చేసుకోండి



- పెంగ్విన్ పబ్లిషర్ ప్రకటనపై రాహుల్ గాంధీ
- ఎవరిది నిజమో మీరే నిర్ణయించుకోండి
- ఈ పుస్తకం విషయంలో పుస్తకం పబ్లిషర్ పెంగ్విన్ అయినా అబద్ధం చెప్పాలి, లేదంటే నరవణే అయినా అబద్ధం చెప్పి ఉండాలన్నారు.

ఇండియన్ ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ ఎం.ఎం.నరవణె మిగతా 2లో

### వరుస అపచారాలు అయినా

# నోరు మెదపని పవన్ కళ్యాణ

ఆలయాల్లో వరుస దుర్ఘటనలు - ప్రభుత్వ వైఫల్యమే
కూటమి ప్రభుత్వం 'హిందూ ద్రోహి'
భక్తుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న చంద్రబాబు
శ్రీశైలంలో శివస్వాములపై లాఠీఛార్జ్ అమానుషం
లాఠీ చార్జ్ చేసిన ఏఎస్పీపై చర్యలు తీసుకోవాలి
నైతిక బాధ్యతగా హోంమంత్రి అనిత రాజీనామా చేయాలి.
కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఆలయాలను, భక్తుల భద్రతను పూర్తిగా గాలికి వదిలేసిందని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ మండిపడ్డారు.



తాడేపల్లి:కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఆలయాలను, భక్తుల భద్రతను పూర్తిగా గాలికి వదిలేసిందని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ మండిపడ్డారు. అధికారం చేపట్టిన తొలి ఏడాదే తిరుమలలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లలో విఫలమైన చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఆరుగురు భక్తుల మృతి చెందగా, సింహాచలం చందనోత్సవంలో మిగతా 2లో

అధికారులదే బాధ్యత

సీఎం చంద్రబాబుతో భేటీలో స్పష్టం చేసిన కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్

పెరుగుతున్న ట్రాఫిక్, భవిష్యత్ అవసరాల దృష్ట్యా ప్రభుత్వ ప్రతిపాదన

క్షేత్రస్థాయిలో పర్యటించి పాలన అమలును పరిశీలించాలి

గత ప్రభుత్వ అప్పుల వల్ల అధిక వడ్డీలు చెల్లిస్తున్నామని వెల్లడి

త్వరలో పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ తీసుకురానున్నట్లు ప్రకటన

శ్రీశైల క్షేత్రంలో భక్తుల రద్దీ.. శివస్వాములపై లాఠీఛార్జ్ వివాదాల నేపథ్యంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు.

ఢిల్లీ నుంచి మంత్రులు, సీఎస్, డీజీపీలతో రివ్యూ చేశారు.జిల్లా అధికారులు శ్రీశైల క్షేత్రంలో తీసుకున్న చర్యలను సమీక్షించారు.

మంత్రులు ఆనం, అనిత భక్తులకు చేయాల్సిన ఏర్పాట్లను పర్యవేక్షించాలని ఆదేశించారు.

భక్తులకు వసతి కల్పించడంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.

దీక్షలు వేసుకుని... కష్టపడి ఆలయానికి చేరుకునే భక్తులను అగౌరవపరిచేలా ఎవరూ వ్యవహరించొద్దని అధికారులకు సూచించారు సీఎం చంద్రబాబు.

### భక్తులకు వసతి కల్పించడంపై

# ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**శ్రీశైల క్షేత్రంలో భక్తుల రద్దీపై సీఎం చంద్రబాబు సమీక్ష**

**మెట్రో రైలు ప్రాజెక్టుకు పచ్చజెండా**

**విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం**

**క్షేత్రస్థాయిలో పర్యటించండి**

**వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి**



విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మెట్రో రైల్ ప్రాజెక్టులను చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

శ్రీశైల క్షేత్రంలో భక్తుల రద్దీ.. శివస్వాములపై లాఠీఛార్జ్ వివాదాల నేపథ్యంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఢిల్లీ నుంచి మంత్రులు, సీఎస్, డీజీపీలతో మిగతా 2లో

### ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలతో మాకు సంబంధం లేదు




- ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి టీడీపీ, జనసేన పార్టీలపై చేసిన వ్యాఖ్యలతో తమకు సంబంధం లేదని ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్ ప్రకటించారు.
- ఆ పార్టీ ఎమ్మెల్యే అయిన ఆదినారాయణరెడ్డి ఇటీవల తిరుపతిలో నిర్వహించిన బీజేపీ కమలవికాసం కార్యక్రమంలో కూటమి ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు.
- రాష్ట్ర ప్రభుత్వం ఇంకా కమ్మగానే ఉందని, మిగతా కులాల వారిని కూడా పట్టించుకోవాలని చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారాయి. మిగతా 2లో



# జిమ్మీ లాయ్‌కి 20 ఏళ్ల జైలు

### మీడియా మాజీ అధిపతికి హాంకాంగ్ కోర్టు శిక్ష


### ప్రభుత్వ వ్యతిరేక కుట్రలకు లాయ్‌ని సూత్రధారిగా పేర్కొన్న జడ్జీలు

చైనా కమ్యూనిస్ట్ ప్రభుత్వ విధానాలను తీవ్రంగా విమర్శించే ప్రజాస్వామ్య అనుకూల, హాంకాంగ్ మీడియా మాజీ అధిపతి జిమ్మీ లాయ్(78)కి 20 ఏళ్ల జైలు శిక్ష పడింది. దేశ భద్రతకు ప్రమాదం కలిగించేందుకు విదేశీ శక్తులతో చేతులు కలిపారని, విద్రోహ వార్తా కథనాలను ప్రచురించారని మిగతా 2లో

# ఉగ్రవాదులకు అనుకూలంగా బ్రిటన్ చట్టాలు?

బ్రిటన్‌లోని బర్మింగ్‌హామ్‌లో రాబోయే మే నెలలో నగర కౌన్సిలర్ ఎన్నికలు జరగనున్నాయి.

1999లో యెమెన్‌లోని బ్రిటీష్ కాన్సులేట్, ఓ మసీదు, స్విస్ హోటల్‌పై బాంబు దాడులు జరగ్గా.. వీటిలో భాగమైన షాహిద్ భట్ దోషిగా తేలాడు.



బ్రిటన్‌లోని బర్మింగ్‌హామ్‌లో రాబోయే మే నెలలో నగర కౌన్సిలర్ ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఇందులో ఓ ఉగ్రవాది పోటీ చేస్తుండటం మిగతా 2లో

# హిందూ మఠాలపై చంద్రబాబు రెడ్‌బుక్



- లడ్డూ వ్యవహారంలో ప్రజల్లో పలుచన కావడంతో తనకు మద్దతు పలకాలంటూ మఠాలకు ఆదేశాలు
- ఒత్తిడిచేసి పెద్ద జీయంగార్‌తో లేఖ విడుదల చేయించారు
- పెద్ద జీయంగార్‌పై కొద్దిరోజులుగా ఒత్తిడి

లడ్డూపై పవన్ వ్యాఖ్యలు నీచాతి నీచం.. గొడ్డు మాంసం తింటా అన్నాడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ప్రసాదం మిగతా 2లో

'కాగ్' లెక్కల ప్రకారం రాష్ట్ర పన్నుల రాబడి వృద్ధి కేవలం 1.97 శాతం మాత్రమేనని వెల్లడి

పన్నుల వసూళ్ల వృద్ధిలో 23 రాష్ట్రాల్లో ఏపీకి 22వ స్థానం లభించిందని ఎద్దేవా

అప్పులు, అవినీతి, కక్ష సాధింపుల్లోనే ఏపీ ప్రథమ స్థానంలో ఉందని తీవ్ర విమర్శ

వైసీపీ అధినేత జగన్ కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నప్పటికీ, ప్రభుత్వం మాత్రం తప్పుడు జీఎస్‌డీపీ (స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి) గణాంకాలతో ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు.

రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందనే భ్రమ కల్పించేందుకే ఈ అబద్ధపు ప్రచారం చేస్తున్నారని జగన్ దుయ్యబట్టారు.

ప్రభుత్వం విడుదల చేసిన వివరాల ప్రకారం, 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ 11.75 శాతం వృద్ధి సాధించిందని, 2025-26లో ఇది 10.75 శాతంగా ఉంటుందని అంచనా వేస్తున్నట్లు పేర్కొనడాన్ని జగన్ తప్పుబట్టారు.

ఈ వృద్ధి రేటుతో దేశంలోనే మూడో స్థానంలో ఉన్నామని ప్రభుత్వం చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు.

### ఆ భ్రమ కల్పించేందుకే ఈ

# అబద్ధపు ప్రచారం

**ప్రచారం ఎక్కువ.. పని తక్కువ..**

**చంద్రబాబు ప్రభుత్వం జీఎస్‌డీపీపై తప్పుడు లెక్కలు చెబుతోంది**

**11.75 శాతం వృద్ధి అంటూ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోంది**

వైసీపీ అధినేత జగన్ కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నప్పటికీ, ప్రభుత్వం మాత్రం తప్పుడు జీఎస్‌డీపీ (స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి) గణాంకాలతో ప్రజలను

ఆంధ్రప్రదేశ్ అట్టడుగు నుంచి రెండో స్థానంలో, అంటే 22వ ర్యాంక్‌లో నిలవడం సిగ్గుచేటని అన్నారు. ఇదే చంద్రబాబు '22వ ర్యాంక్ విజన్' అంటూ ఆయన సెటైర్లు వేశారు.



మోసం చేస్తోందని ఆరోపించారు. రాష్ట్రం వేగంగా అభివృద్ధి మిగతా 2లో

### సభకు రాకపోవడం ప్రజలను అవమానించడమే



- వైసీపీ ఎమ్మెల్యేలపై ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు తీవ్ర విమర్శలు
- చర్చలకు బదులు అరాచకానికే వైసీపీ అలవాటుపడిందని వ్యాఖ్య
- 151 నుంచి 11 సీట్లకు పడిపోవడమే వైసీపీ పాలనకు నిదర్శనం
- 22-ఏను అడ్డుపెట్టుకుని రైతులను వైసీపీ ప్రభుత్వం వేధించిందన్న కాల్వ మిగతా 2లో

## జిమ్మీ లాయ్‌కి 20 ఏళ్ల జైలు

బ్రిటిష్ పౌరుడు కూడా అయిన లాయ్‌పై అభియోగాలున్నాయి. ప్రభుత్వ వ్యతిరేక కుట్రలన్నిటికీ జిమ్మీ లాయ్‌ని ముఖ్య సూత్రధారిగా తీర్పు సందర్భంగా జడ్జిలు పేర్కొన్నారు. లాయ్ వయస్సు, ఆరోగ్య పరిస్థితులు, కఠినమైన ఏకాంత కారాగారవాసం వంటి వాటిని పరిగణనలోకి తీసుకుని, జరిమానా తగ్గించామన్నారు. అక్రమాలకు సంబంధించిన వేర్వేరు కేసుల్లో ఆయన ఐదేళ్ల 9 నెలలపాటు శిక్ష అనుభవించాల్సి ఉన్నందున ఇది పూర్తయ్యాకే తాజాగా విధించిన జైలు శిక్షను అనుభవించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. హాంకాంగ్‌లో అసమ్మతిని అణచివేసేందుకు చైనా ప్రభుత్వం తీసుకు వచ్చిన కఠినమైన జాతీయ భద్రతా చట్టం కింద విధించిన మొట్టమొదటి దీర్ఘకాలం శిక్ష ఇదే కావడం గమనార్హం. లాయ్‌తోపాటు ఆయన స్థాపించిన యాపిల్ డైలీ వార్తాపత్రికలోని ఆరుగురు ఉద్యోగులు, ఇద్దరు ఉద్యమకారులకు కూడా పదేళ్లు, ఆరేళ్లు, మూడు నెలల జైలు శిక్షలు విధిస్తూ జడ్జి తీర్పు చెప్పారు.

## ఉగ్రవాదులకు అనుకూలంగా బ్రిటన్ చట్టాలు?

షాకింగ్‌గా అనిపిస్తోంది. 1999లో యెమెన్‌లోని బ్రిటీష్ కాన్సులేట్, ఓ మసీదు, స్విస్ హోటల్‌పై బాంబు దాడులు జరగ్గా.. వీటిలో భాగమైన షాహిద్ భట్ దోషిగా తేలాడు. ఉగ్రవాద సంఘాలతో సంబంధాలు కారణంగా జైలుశిక్ష అనుభవించాడు. ఉగ్రవాది అబూ హమ్జాకు గతంలో అనుచరుడిగా ఉన్న భట్.. అప్పట్లోనే అఫ్ఘానిస్తాన్, బోస్నియా, తర్వాత యెమెన్‌కు వెళ్లినట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే తనపై వచ్చిన విమర్శలను షాహిద్ ఖండించాడు. బర్మింగ్‌హామ్ కౌన్సిలర్ ఎన్నికల్లో పోటీ చేసే విషయమై తనని తాను సమర్థించుకున్నాడు. యెమెన్ కోర్టులో తప్పుడు వాంగ్మూలాల ఆధారంగా నాకు శిక్ష విధించారు. కౌన్సిలర్ ఎన్నికల్లో నాకే ఓటేయాలని ఎవరినీ బలవంతం చేయను.

## ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలతో మాకు సంబంధం లేదు

ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి టీడీపీ, జనసేన పార్టీలపై చేసిన వ్యాఖ్యలతో తమకు సంబంధం లేదని ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్ ప్రకటించారు. ఆ పార్టీ ఎమ్మెల్యే అయిన ఆదినారాయణరెడ్డి ఇటీవల తిరుపతిలో నిర్వహించిన బీజేపీ కమలవికాసం కార్యక్రమంలో కూటమి ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంకా కమ్మగానే ఉందని, మిగతా కులాల వారిని కూడా పట్టించుకోవాలని చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారాయి. 1983లో ఎన్టీఆర్ సీఎంగా ఉన్న సమయంలో గజ్జల మల్లారెడ్డి కూడా ఈ వ్యాఖ్యలు చేశారని గుర్తుచేశారు. ప్రభుత్వం కోసం కష్టపడి పనిచేసేవారికి పదవులు దక్కాలని, అన్ని కులాల వారికీ సమాన న్యాయం చేయాలన్నారు. కూటమిలో బీజేపీ లేకపోతే రాష్ట్రంలో టీడీపీ, జనసేన పార్టీలు లేవన్నారు. కూటమిలో బీజేపీనే ప్రధానమని, తర్వాతే టీడీపీ, జనసేన వాళ్లు ఉంటారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తలకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్ స్పందించారు. ఆదినారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలతో తమకు ఎలాంటి సంబంధం లేదన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలతో ఏకీభవించబోమని స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలపై ఆదినారాయణరెడ్డిని వివరణ కోరుతామన్నారు.

## మీరే డిసైడ్ చేసుకోండి

రాసిన 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ' పుస్తకంపై జాతీయ రాజకీయాల్లో సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ పుస్తకం పబ్లిషర్ పెంగ్విన్ ర్యాండమ్ హౌస్ చేసిన ప్రకటనపై లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ రియాక్ట్ అయ్యారు. ఇవాళ మీడియాతో మాట్లాడిన రాహుల్ గాంధీ.. ఈ పుస్తకం అమెజాన్‌లో లభిస్తోందన్నారు. నా పుస్తకం అందరికీ అందుబాటులో ఉందని కొనుగోలు చేయాలంటూ 2023లోనే నరవణే ట్వీట్ చేశారన్నారు. ఈ పుస్తకం విషయంలో పుస్తకం పబ్లిషర్ పెంగ్విన్ అయినా అబద్ధం చెప్పాలి, లేదంటే నరవణే అయినా అబద్ధం చెప్పి ఉండాలన్నారు. నేనైతే నరవణే ట్వీట్‌ను నేను నమ్ముతున్నానన్నారు. ఆర్మీ చీఫ్‌గా పని చేసిన నరవణె ఆయన తన పుస్తకంలో కొన్ని కీలక విషయాలు వెల్లడించారు. అవి కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోడీకి ఇబ్బందికరంగా ఉన్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో పెంగ్విన్ పబ్లిషర్ నిజం చెబుతోందా? లేకా నరవణె నిజం చెబుతున్నారా మీరే నిర్ణయించుకోండన్నారు. ఇద్దరిది నిజం అనడం సాధ్యం కాదన్నారు. కాగా నరవణె రాసిన పుస్తకంలోని అంశాలను ఇటీవల లోక్ సభలో రాహుల్ గాంధీ ప్రస్తావించారు. అనంతరం పార్లమెంట్ కు ఆ పుస్తకాన్ని తీసుకువచ్చి ప్రదర్శించారు. అయితే ఈ పుస్తకం ఇంకా పబ్లిష్ కాలేదని అటువంటిది అనధికారిక పుస్తకంలోని అంశాలను సభ లోపల ఎలా ప్రస్తావిస్తారంటూ రాహుల్ గాంధీపై అధికార పక్షం ఎదురుదాడి చేస్తోంది. ఈ క్రమంలో ఈ పుస్తకం పీడీఎఫ్ కాపీలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో నరవణె పుస్తకం ఒక్క కాపీ కూడా ఇంకా పబ్లిష్ కాలేదని, అనధికారిక కాపీలు మాత్రమే ప్రచారంలో ఉన్నాయని ఈ బుక్ పబ్లిషర్ పెంగ్విన్ స్పష్టం చేసింది. అలాగే ఈ పుస్తకంపై కాపీరైట్ హక్కులు తమకే ఉన్నాయని వీటిని ఉల్లఘించినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చేసిన హెచ్చరించింది.

## సభకు రాకపోవడం ప్రజలను అవమానించడమే

శాసనసభ చర్చలకు దూరంగా ఉండటం అంటే ప్రజలు ఇచ్చిన అధికారాన్ని అవమానించడమేనని ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు వైసీపీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. బుధవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. శాసనసభ్యులుగా తమ ప్రాథమిక బాధ్యతలను వైసీపీ నేతలు పూర్తిగా విస్మరించారని ఆయన ఆరోపించారు. గత నాలుగు సమావేశాలకు దుమ్మా కొట్టిన వైసీపీ, చర్చల స్థానంలో అరాచక ప్రవర్తనకే అలవాటు పడిందని కాల్వ విమర్శించారు. గవర్నర్ ప్రసంగం రోజు మొక్కుబడిగా సభకు వచ్చి, కాగితాలు చించి గందరగోళం సృష్టించడం తప్ప ప్రజా సమస్యలపై మాట్లాడింది లేదని దుయ్యబట్టారు. ఐదేళ్ల వైసీపీ అరాచక పాలనను చూసిన ప్రజలు, కూటమికి 164 స్థానాలిచ్చి చారిత్రక తీర్పు ఇచ్చారని గుర్తుచేశారు. 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోయినప్పటికీ వైసీపీ తన తీరు మార్చుకోకపోవడం దారుణమన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో 22-ఏ నిబంధనను ఒక ఆయుధంగా మార్చి రైతులను, సామాన్యులను తీవ్రంగా ఇబ్బంది పెట్టారని కాల్వ శ్రీనివాసులు ఆరోపించారు. తమ అవినీతి, భూకబ్జాలపై సభలో సమాధానం చెప్పలేకనే జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీకి ముఖం చాటేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం ఏ అంశంపైనైనా చర్చకు సిద్ధంగా ఉందని, నిర్మాణాత్మక విమర్శలను స్వాగతిస్తుందని స్పష్టం చేశారు. ఇప్పటికైనా వైసీపీ ఎమ్మెల్యేలు తమ బాధ్యతను గుర్తించి, బడ్జెట్ సమావేశాలకు హాజరై ప్రజా సమస్యలపై గళం విప్పాలని కాల్వ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

## హిందూ మఠాలపై చంద్రబాబు రెడ్‌బుక్

లడ్డూ వ్యవహారంలో తనకు అనుకూలంగా ప్రకటనలు చేయించుకునే పనిలో సీఎం చంద్రబాబు నిమగ్నమయ్యారని టీటీడీ మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి పేర్కొన్నారు. లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు, గొడ్డుకొవ్వు, పందికొవ్వు, చేపనూనె కలిశాయంటూ బాధ్యతారహితుమైన ప్రకటనలు చేసిన చంద్రబాబు.. అవి అసత్యాలని సీబీఐ-సిట్ దర్యాప్తులో తేలడంతో ప్రజలకు క్షమాపణ చెప్పాల్సింది పోయి, తన అబద్ధాలను నిజం చేయించుకోవాలని, అవమానకర పరిస్థితుల నుంచి బయుటపడాలని రోజుకో కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 'హిందూ ఆధ్యాత్మిక మఠాలపైనే తన రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని ప్రయోగిస్తూ దేశవ్యాప్తంగా తిరుమల క్షేత్రం పరువు, ప్రతిష్టను దెబ్బతీసే అపవిత్ర కార్యక్రమాలకు ఒడిగడుతున్నారు. చంద్రబాబు ఆదేశాల మేరకు సీఎంవోలో ఓ అధికారికి ఈ ప్రత్యేక బాధ్యతలు అప్పగించగా, టీటీడీలో కొందరు అధికారులు వీరికి సహాయపడుతున్నారు. దక్షిణాది సహా దేశంలోని హిందూ ఆధ్యాత్మిక మఠాలకు వెళ్లి వారిని ఒత్తిళ్లకు గురిచేసి, అసత్యాలు చెప్పి తనకు అనుకూలంగా మఠాధిపతుల చేత లేఖలు విడుదల చేయించడం, వాటిని తమ ఎల్లో మీడియాలో ప్రధాన శీర్షికల్లో ప్రచురించి, దుర్బుద్ధితో కూడిన ప్రచారానికి శ్రీకారం చుట్టారు.

## 'దేవుడంటే భయం లేదు, భక్తులంటే గౌరవం లేదు

శ్రీశైలంలో సోమవారం శివస్వాములపై పోలీస్ లాఠీ ఛార్జ్ చేయడంపై వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా సెల్వమణి స్పందించారు. ఈ మేరకు ఆమె ఎక్స్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. 'దేవుడంటే భయం లేదు, భక్తులంటే గౌరవం లేదు, ఈ రాక్షస పాలనలో ఆలయాలకు రక్షణే లేదు, అసలు భక్తికి విలువలేదు, రౌడీమూకల అరాచకాలను చోద్యం చూసిన పోలీసులు.. శ్రీశైలంలో మాలవేసుకొన్న శివస్వాములు, సామాన్య భక్తులపై మాత్రం లాఠీలు ఝులడం హేయమైన చర్య, మాలవేసుకొని దీక్షలో ఉన్న శివస్వాములను శ్రీశైలం ఆలయం వద్ద లాఠీలతో కొడుతున్న పోలీసుల తీరు బాధాకరం, ఇది రాక్షస పాలనకు నిదర్శనం' అని తీవ్ర ఆరోపణలు చేశారు. వైసీపీ నాయకుల ఇండ్లపై రౌడీమూకలు దాడి చేసినప్పుడు, పెట్రోల్ బాంబులు విసిరినప్పుడు, కార్లు, ఇండ్లు ధ్వంసం చేసినప్పుడు లేవని లాఠీలు ఇప్పుడు ఎందుకు లేస్తున్నట్లో అని ప్రశ్నించారు.

## మా సహనాన్ని పిరికితనంగా భావించొద్దు

మక్తల్ మున్సిపాలిటీ ఎన్నికల్లో 6వ వార్డు బీజేపీ అభ్యర్థి మహదేవప్ప మృతిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహదేవప్పది బలవన్మరణం కాదని కాంగ్రెస్ చేసిన హత్య అని ఆరోపించారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ బెదిరింపులు, అరాచకాలకు పాల్పడుతోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ను రాళ్లతో కొట్టే పరిస్థితి రాబోతోందన్నారు. మా సహనాన్ని పిరికితంగా భావిస్తారా అని ఫైర్ అయ్యారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పై బీజేపీ యుద్ధం చేయబోతోందని చెప్పారు. బీఆర్ఎస్ అరాచకాలకు ఎదురొడ్డి పోరాడిన చరిత్ర బీజేపీకార్యకర్తలదని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని భూస్తాపితం చేసే రోజులు వచ్చాయన్నారు. మహదేవప్ప మరణానికి కారణమైన కాంగ్రెస్ నేతలను వెటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

# భక్తులకు వసతి కల్పించడంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

రివ్యూ చేశారు. జిల్లా అధికారులు శ్రీశైల క్షేత్రంలో తీసుకున్న చర్యలను సమీక్షించారు. మంత్రులు ఆనం, అనిత భక్తులకు చేయాల్సిన ఏర్పాట్లను పర్యవేక్షించాలని ఆదేశించారు. భక్తులకు వసతి కల్పించడంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. దీక్షలు వేసుకుని... కష్టపడి ఆలయానికి చేరుకునే భక్తులను అగౌరవపరిచేలా ఎవరూ వ్యవహరించొద్దని అధికారులకు సూచించారు సీఎం చంద్రబాబు. శివరాత్రికి ఇబ్బందులు జరగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలన్నారు.

ఢిల్లీ పర్యటనలో సీఎం చంద్రబాబు.. ఐదుగురు కేంద్రమంత్రులతో భేటీ

సీఎం చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. రాత్రి గన్నవరం నుంచి ఢిల్లీకి వెళ్లిన ఆయన.. జన్ పథ్ నివాసంలో బస చేశారు. నేడు ఐదుగురు కేంద్రమంత్రులతో విడివిగా భేటీ కానున్నారు. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ తో భేటీ అయిన సీఎం చంద్రబాబు.. రాష్ట్రానికి సంబంధించి పోలవరం ప్రాజెక్టు, జలజీవన్ మిషన్ పథకానికి నిధులు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పురోగతిపై చర్చిస్తున్నారు. ఆయనతో భేటీ అనంతరం నిర్మలా సీతారామన్, శివరాజ్ సింగ్, అశ్వినీ వైష్ణవ్ లతో భేటీ అయి రాష్ట్రానికి సంబంధించి పలు ప్రాజెక్టులకు అందాల్సిన సహాయం, కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి సంబంధించిన ప్రస్తావనలపై కేంద్రమంత్రులతో చర్చించనున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా తో ఏపీలో తాజాగా నెలకొన్న రాజకీయ పరిణామాలు, తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై చర్చించనున్నట్లు సమాచారం. కేంద్రమంత్రులతో సమావేశాలు ముగిశాక సీఎం తిరిగి ఢిల్లీ ఎయిర్ పోర్టు నుంచి గన్నవరం చేరుకుని, అక్కడి నుంచి ఉండవల్లి నివాసానికి వెళ్తారు. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి భారీ శుభవార్త అందింది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుకు కేంద్రం సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. ఢిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం చంద్రబాబుకు ఈ మేరకు ఈ సానుకూల స్పందన లభించడం గమనార్హం. రాత్రి ఢిల్లీకి చేరుకున్న సీఎం చంద్రబాబు, ఇవాళ పలువురు కేంద్ర మంత్రులతో సమావేశమయ్యారు. ఈ క్రమంలోనే కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విశాఖ మెట్రో ప్రాజెక్టుకు అనుమతి ఇస్తున్నట్లు ఖట్టర్ స్వయంగా చంద్రబాబుకు తెలిపినట్లు సమాచారం. ఈ నిర్ణయంతో విశాఖ మెట్రో ఏర్పాటులో కీలక ముందడుగు పడినట్లయింది. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మెట్రో రైల్ ప్రాజెక్టులను చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కేంద్రానికి ప్రతిపాదనలు కూడా పంపింది. తాజాగా చంద్రబాబు పర్యటన నేపథ్యంలో విశాఖ ప్రాజెక్టుకు ఆమోదం లభించడంతో త్వరలోనే పనులు ముందుకు సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. విజయవాడ మెట్రో ప్రతిపాదనపై కూడా త్వరలో స్పష్టత రావచ్చని అధికారులు భావిస్తున్నారు. వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఇప్పటి నుంచే పటిష్టమైన చర్యలు చేపట్టాలని, హాస్టళ్లలో విద్యార్థులు అనారోగ్యం పాలైతే సంబంధిత జిల్లా కలెక్టర్లు, మంత్రులనే బాధ్యుల్ని చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గట్టిగా హెచ్చరించారు. ప్రభుత్వ పాలసీలు క్షేత్రస్థాయిలో ఎలా అమలవుతున్నాయో తెలుసుకునేందుకు మంత్రులు, కార్యదర్శులు తప్పనిసరిగా క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పాలసీలు సమర్థవంతంగా అమలైతేనే ఆశించిన ఫలితాలు వస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. అమరావతి సచివాలయంలో మంత్రులు, కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్ల రాష్ట్రం 14 శాతం అధిక వడ్డీతో అప్పులు చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక క్రమశిక్షణను గాడిలో పెట్టి, రాష్ట్ర క్రెడిట్ రేటింగ్ పెంచడం ద్వారా వడ్డీ భారాన్ని తగ్గించుకునేందుకు రుణాలను రీషెడ్యూల్ చేస్తున్నామని వివరించారు. ప్రతి ఐదేళ్లకు జీఎస్‌డీపీ, తలసరి ఆదాయం రెట్టింపు కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక దృష్టి

ఆరోగ్య రంగంపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం సూచించారు. జూలై నాటికి 66 లక్షల హైరిస్క్ కేసులకు హెల్త్ స్క్రీనింగ్ పూర్తి చేయాలని, 5 లక్షల మంది హాస్టల్ విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు చేపట్టాలని లక్ష్యంగా నిర్దేశించారు. గర్భిణుల్లో సిజేరియన్లు తగ్గించి, సాధారణ ప్రసవాలు పెరిగేలా అవగాహన కల్పించాలన్నారు. మాతాశిశు సంరక్షణ కోసం 'కేర్ అండ్ గ్రో' కార్యక్రమాన్ని, అంగన్‌వాడీలు, మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారం అందించాలని చెప్పారు. రాష్ట్ర జనాభా నిర్వహణ కోసం మార్చి నాటికి 'పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ' తీసుకురానున్నట్లు సీఎం వెల్లడించారువిద్యారంగంలో ఒత్తిడి లేని విద్యావిధానం అమలు చేయాలని, పదో తరగతి ఫలితాల్లో మెరుగుదలకు 100 రోజుల ప్రణాళికను పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల ఆత్మహత్యలు జరగకూడదని, నూతన ఆవిష్కరణలకు స్వేచ్ఛాయుత వాతావరణం ఉండాలని అభిప్రాయపడ్డారు.

నీటి సంరక్షణ, అభివృద్ధిపై కీలక సూచనలు

రాష్ట్రంలోని 38 వేలకు పైగా ఉన్న చిన్న నీటిపారుదల చెరువులను పరిరక్షించాలని, భూగర్భ జలాలను 'నీటి బ్యాంకు' తరహాలో వాడాలని సూచించారు. పారిశ్రామిక కాలుష్యంతో జలాలు కలుషితం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అల్లూరి జిల్లా లంబసింగిలో కుంకుమ పువ్వు సాగు, ఏలూరు సమీపంలో కోకో సిటీ ఏర్పాటు వంటి వినూత్న ప్రాజెక్టులకు అవకాశాలున్నాయని, వీటిని ప్రోత్సహించాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఇతర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆ భ్రమ కల్పించేందుకే ఈ అబద్ధపు ప్రచారం

చెందుతోందనే భ్రమ కల్పించేందుకే ఈ అబద్ధపు ప్రచారం చేస్తున్నారని జగన్ దుయ్యబట్టారు. ప్రభుత్వం విడుదల చేసిన వివరాల ప్రకారం, 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ 11.75 శాతం వృద్ధి సాధించిందని, 2025-26లో ఇది 10.75 శాతంగా ఉంటుందని అంచనా వేస్తున్నట్లు పేర్కొనడాన్ని జగన్ తప్పుబట్టారు. ఈ వృద్ధి రేటుతో దేశంలోనే మూడో స్థానంలో ఉన్నామని ప్రభుత్వం చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. ఈ లెక్కలు ఏ స్వతంత్ర సంస్థ ఇచ్చినవి కావని, కేవలం చంద్రబాబు కార్యాలయంలో సృష్టించినవని ఆయన విమర్శించారు. ప్రభుత్వం చెబుతున్న వృద్ధి నిజమైతే, పన్నుల రాబడిలో కూడా అదే స్థాయి పెరుగుదల కనిపించాలని జగన్ అన్నారు. కానీ, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) ఈ ఆర్థిక సంవత్సరం మొదటి 9 నెలలకు విడుదల చేసిన లెక్కలు ప్రభుత్వ బూటకపు ప్రచారాన్ని బట్టబయలు చేశాయని తెలిపారు. గత రెండేళ్లలో రాష్ట్ర పన్నుల రాబడి వృద్ధి సగటున కేవలం 1.97 శాతంగా మాత్రమే ఉందని, ఇది దిగ్భ్రాంతికరమని అన్నారు. "11 శాతం పైగా జీఎస్‌డీపీ వృద్ధి సాధిస్తున్న రాష్ట్రంలో పన్నుల రాబడి 2 శాతం లోపు ఎలా ఉంటుంది? ఈ వింత గణాంకాలు చూసి ప్రపంచ ఆర్థికవేత్తలు కూడా ఆశ్చర్యపోతారు" అని జగన్ ఎద్దేవా చేశారు. ఇదే సమయంలో, దేశంలోని 23 రాష్ట్రాలకు సంబంధించిన పన్నుల రాబడి వృద్ధిపై 'కాగ్' విడుదల చేసిన గణాంకాలను జగన్ ప్రస్తావించారు. ఈ జాబితాలో ఆంధ్రప్రదేశ్ అట్టడుగు నుంచి రెండో స్థానంలో, అంటే 22వ ర్యాంక్‌లో నిలవడం సిగ్గుచేటని అన్నారు. ఇదే చంద్రబాబు '22వ ర్యాంక్ విజన్' అంటూ ఆయన సెటైర్లు వేశారు. చంద్రబాబు నాయకత్వంలో ఏపీ ఏదైనా విషయంలో మొదటి స్థానంలో ఉందంటే అది అప్పులు, అవినీతి, రాజకీయ కక్ష సాధింపులు, తప్పుడు ప్రచారంలో మాత్రమేనని జగన్ తీవ్రంగా విమర్శించారు. ఏపీ సీఎం చంద్రబాబు పనితీరుపై మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సెటైర్లు వేశారు. ప్రచారం ఎక్కువ.. పని తక్కువ అన్నట్లుగా చంద్రబాబు విజన్ ఉందని ఎద్దేవా చేశారు. పన్నుల ఆదాయంలో దేశంలో ఏపీ 22వ ర్యాంకులో ఉందని.. అయినప్పటికీ చంద్రబాబు మోసాలు, అబద్ధాలు ఆగకుండా కొనసాగుతున్నాయని విమర్శించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం తీవ్రమైన ఆర్థిక మందగమనాన్ని ఎదుర్కొంటుందనేందుకు ప్రభుత్వ ఆదాయాలే సాక్ష్యంగా నిలుస్తున్నాయని జగన్ తెలిపారు. కానీ చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కల్పిత జీఎస్‌డీపీ (+ుణా) గణాంకాలతో ప్రజలను మభ్యపెట్టి, రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందనే తప్పుడు భావన కలిగిస్తోందని పేర్కొన్నారు. 2024--25లో రాష్ట్ర ఆర్థిక వృద్ధి 11.75% (నామినల్ జీఎస్‌డీపీ)గా ఉందని, జాతీయ వృద్ధిరేటు 9.8% మాత్రమేనని; అలాగే 2025--26లో రాష్ట్ర వృద్ధి 10.75%గా ఉంటుందని, జాతీయ వృద్ధిరేటు 8.0% మాత్రమేనని చంద్రబాబు ప్రభుత్వం సోమవారం ప్రకటించిందని తెలిపారు. దీని ప్రకారం 2023--24 నుంచి 2024--25 మధ్య రెండేళ్ల కాలానికి సగటు వార్షిక వృద్ధిరేటు (జూా+=) 11.09%గా చూపిస్తోందన్నారు. అంతేకాదు, వాస్తవ జీఎస్‌డీపీ (=ఖుశ్రీ +ుణా) వృద్ధి పరంగా ఈ ఏడాది రాష్ట్రం దేశంలో 3వ స్థానంలో ఉందని కూడా ప్రభుత్వం చెబుతోందని పేర్కొన్నారు. అయితే ఇవేవీ స్వతంత్ర సంస్థలు విడుదల చేసిన గణాంకాలు కావు, ఇవి పూర్తిగా చంద్రబాబు కార్యాలయంలో తయారుచేసిన అంకెలే. వాటినే వాస్తవాలుగా ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఈ గణాంకాలు నిజమైతే, ప్రభుత్వ ఆదాయాల్లోనూ అదే స్థాయి వృద్ధి కనిపించాలని జగన్ అన్నారు. కానీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తొలి 9 నెలల సీఏజీ గణాంకాలు చూస్తే వాస్తవ పరిస్థితులు ఎంత భిన్నంగా ఉన్నాయో స్పష్టమవుతోందని అన్నారు. ఇంకా, ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తొలి 9 నెలల 23 రాష్ట్రాల పన్నుల ఆదాయాలను జూా+ అప్‌లోడ్ చేసిందని.. పన్ను ఆదాయాల వృద్ధి పరంగా ఇతర రాష్ట్రాలతో ఆంధ్రప్రదేశ్‌ను పోలిస్తే అత్యంత ఆందోళనకరమైన విషయాలు వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. ఈ 23 రాష్ట్రాల్లో, పన్ను ఆదాయాల వృద్ధి విషయంలో ఆంధ్రప్రదేశ్ 22వ స్థానంలో ఉందని జగన్ తెలిపారు.

# బోలేబాబా సంస్థకు అనుమతి ఇచ్చింది మీ ప్రభుత్వం కాదా?

రాచమల్లు శివప్రసాద్ రెడ్డి. బరితెగించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూనే ఉన్నారని అన్నారు. బోలేబాబా సంస్థకు అనుమతి ఇచ్చింది మీ ప్రభుత్వం కాదా? అని ప్రశ్నించారు. ఆ నాలుగు ట్యాంకర్ల నెయ్యి వచ్చింది చంద్రబాబు పాలనలోనే ?అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..'మేము అబద్ధాల కోరు చంద్రబాబుతో కొట్లాడుతున్నాం. ప్రతిరోజూ ఆయనతో కొట్లాడకపోతే ఆయన చెప్పే అబద్ధం ప్రపంచం అంతా తిరుగుతుంది. అందుకే మేము తిరుమల పవిత్రతపై రోజూ మాట్లాడాల్సి వస్తోంది. కేవలం హిందువుల్లో జగన్ పట్ల వ్యతిరేకత రావాలనే చంద్రబాబు దుష్ప్రచారానికి దిగాడు. దేవుడిని కూడా అడ్డు పెట్టుకుని కుట్రలకు తెర లేపారు. జంతువుల కొవ్వు కలిసింది అని మొట్టమొదటి అబద్ధం చెప్పాడు. స్వామి వారి పవిత్రతకు భంగం కలగకుండా ఉండాలి అనుకుంటే ఈ విషయం మాట్లాడరు. గోప్యంగా విచారణ చేసి నిజాలు తేలిన తర్వాత ఏదైనా ఉంటే అప్పుడు ప్రకటన చేయాలి. సుప్రీంకోర్టులో సిదార్థ్ లూథ్రా వాదిస్తుంటే జడ్జీలు మాట్లాడిన మాటలు వింటే అన్నీ తెలుస్తాయి. ఆనాడు సుప్రీంకోర్టు మందలించినా మీకు బుద్ధి రాలేదు. సీబీఐ విచారణ వేసినా దర్యాప్తు చేసింది మీ అధికారులే కదా. వారిచ్చిన రిపోర్టులో జంతువుల కొవ్వు కలవలేదని స్పష్టంగా చెప్పారు. అప్పుడన్నా నన్ను క్షమించు స్వామీ అని దేవదేవుడిని కోరాల్సింది. అప్పుడు జంతు కొవ్వు అన్నావు.. ఇప్పుడు బాత్‌రూం కడిగేవి వాడారు అంటున్నావు. భోలేబాబా సంస్థకు అనుమతి ఇచ్చింది మీ ప్రభుత్వం కాదా?. 82వేల కేజీల నెయ్యి కొనుగోలుకు ఒకే రోజు అనుమతించారు. సీబీఐ రిపోర్టు కాదని ఏకసభ్య కమిషన్ ఎలా వేస్తారు?. సీబీఐ దర్యాప్తు తర్వాత ఏకసభ్య కమిషన్ వేయడమేంటి?. భోలే బాబా ఫ్రాడ్ అయినప్పుడు 82వేల కేజీల నెయ్యి ఎలా ఆరర్డర్ ఇచ్చారు. ఎన్‌డీడీబీ, ఎన్డీఆర్ఐ రిపోర్టులే సరికాదని ఎలా చేప్తావు చంద్రబాబు?. బాబూ నీకు ఆత్మే లేనప్పుడు అంతరాత్మ సాక్షిగా ప్రమాణం ఏంటి?. వైఎస్ జగన్ హయాంలో నెయ్యి నాణ్యతలో ఎక్కడా పొరపాటు చేయలేదు. బరితెగించి నీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూనే ఉన్నావు. సీబీఐ సిట్ చెప్పినా, ల్యాబ్స్ చెప్పినా నారా వారి మాటే కరెక్ట్ అనాలని కోరుకుంటున్నారు. మళ్ళీ ఏకసభ్య కమిషన్ అంటున్నారు.. సీబీఐ విచారణ చేసినా వీళ్లు ఒప్పుకోవడం లేదు. పాలే లేకుండా పెరుగు తయారు చేసినందుకు నీ హెరిటేజ్ సంస్థకు లక్ష రూపాయలు జరిమానా కట్టావు. దీనికి ఫుల్ స్టాప్ పడాలంటే ఒక్కటే మార్గం.. దేవదేవుడైన వెంకటేశ్వర స్వామి ఇక నిరూపించుకోవాలి. దీనికి మేము జంతు కొవ్వు కలిపితే మా చేతులు పడిపోవాలి. జంతు కొవ్వు కలవకపోతే చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ నోరు పడిపోవాలి. మీ ముగ్గురికి ఆ వెంకటేశ్వర స్వామి శిక్ష తప్పకుండా విధిస్తాడు. స్వామి వారికి నువ్వు చేసిన అపచారానికి కచ్చితంగా శిక్ష పడుతుంది. నీ జీవితంలో 2029 తర్వాత నువ్వు, నీ కొడుకు ముఖ్యమంత్రి అయ్యేది లేదు. ఆ తర్వాత నీ జీవితంలో మంచి రోజులే ఉండవు. నీకు స్వామి వారి పట్ల భక్తి లేదు.. ప్రజల మనోభావాలపై గౌరవం లేదు అంటూ ఘాటు విమర్శలు చేశారు. పలువురు మహిళా ఎంపీలు దూకుడుగా ప్రధాని కూర్చునే సీటు వైపు దూసుకెళ్లి, ఆ ప్రాంతాన్ని పూర్తిగా చుట్టుముట్టారు. మరికొందరు సభ్యులు ప్లకార్డులు పట్టుకుని ట్రెజరీ బెంచీలలోకి చొరబడటమే కాకుండా, సీనియర్ మంత్రులు కూర్చునే స్థలంలోకి కూడా ప్రవేశించి తీవ్రమైన అభద్రతా భావాన్ని సృష్టించారు.

# 7,514 మంది ఉద్యోగులకు ప్రమోషన్లు, 20 ఫిబ్రవరి లోపు ఎంప్యానెల్ పూర్తి లక్ష్యం

సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉద్యోగుల ప్రమోషన్లు, నియామకాలు, బకాయిల చెల్లింపులు, వైద్య కారణాలతో రిటైర్ అయిన ఉద్యోగుల సమస్యలు, కారుణ్య నియామకాలు, సీనియారిటీ జాబితాలు, కోర్టు కేసుల స్థితిగతులపై మంత్రి విస్తృతంగా చర్చించారు. 2025--26 ఖూజ కింద అర్హులైన 7,514 మంది ఉద్యోగులకు ప్రమోషన్ల ప్రక్రియ కొనసాగుతోందని, 20-02-2026లోపు ఎంప్యానెల్ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. లెవెల్స్ 3, 4, 5 ఢ జుజుల సీనియారిటీ జాబితాల ఆధారంగా ఖూజలు నిర్వహించేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు.

నియామకాలు - ఖాళీల భర్తీపై చర్చ

వివిధ విభాగాల్లో 7,673 పోస్టుల భర్తీకి ప్రభుత్వ అనుమతి కోరనున్నట్లు అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. 2020లో 51,488 మంది ఉద్యోగులు ఉండగా ప్రస్తుతం 44,131 మంది మాత్రమే సేవలలో ఉన్నారని, 2026, 2027, 2028 సంవత్సరాల్లో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు రిటైర్ కానున్నారని వివరించారు. డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్స్ తదితర పోస్టులకు ప్రాధాన్యతతో భర్తీ చేయాలని మంత్రి సూచించారు.

వైద్య కారణాలతో రిటైర్ అయిన ఉద్యోగుల అంశం

01-01-2020 నుంచి వైద్య కారణాలతో 682 మంది ఉద్యోగులు రిటైర్ అయినట్లు అధికారులు తెలిపారు. వీరిలో 36 మందికి ప్రత్యామ్నాయ ఉద్యోగం, మిగిలిన 646 మందికి ఆర్థిక పరిహారం చెల్లించాల్సి ఉందని వివరించారు. ఒక్కో ఉద్యోగికి రూ.15 లక్షల చొప్పున మొత్తం ఆర్థిక భారం రూ.96.90 కోట్లుగా అంచనా వేశారు. ఉమ్మడి కడప ప్రాంతంలో కండక్టర్ ఖాళీలు లేకపోవడంతో 191 కారుణ్య నియామక దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. 28-09-2023, 29-09-2023 తేదీల్లో సర్టిఫికేట్ వెరిఫికేషన్ పూర్తైనా ఇప్పటివరకు నియామకాలు జరగలేదని, ూూూజ పదేపదే ఫాలోఅప్ చేసినా కలెక్టర్ కార్యాలయం నుంచి స్పష్టమైన స్పందన రాలేదని అధికారులు మంత్రికి వివరించారు. కడప ప్రాంతానికి చెందిన 80 మంది కండక్టర్లు ఇతర రీజియన్లలో పని చేస్తున్నారని తెలిపారు.

సీనియారిటీ జాబితాలు, కోర్టు కేసులపై సమీక్ష

వివిధ కేడర్ల సీనియారిటీ జాబితాల పునఃపరిశీలనకు 30-01-2026న మెమో జారీ చేసినట్లు తెలిపారు. హైకోర్టు ఉత్తర్వులు, ప్రభుత్వ మెమోల ప్రకారం సీనియారిటీ జాబితాల సమీక్ష జరుగుతుందని, 2016 తర్వాతి ప్రమోషన్ ఫైళ్లు ూూూజ వద్ద, 2016కు ముందు రికార్డులు ూూజ వద్ద ఉన్నాయని పేర్కొన్నారు. అన్ని రికార్డులు సమీకరించడానికి కనీసం 45 రోజులు అవసరమని తెలిపారు. రవాణా శాఖకు సంబంధించిన 88 కాంటెంప్ట్ కేసులు పెండింగ్‌లో ఉండగా, వాటిలో 23 కేసుల్లో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రతివాదిగా ఉన్నారని, న్యాయ శాఖ నిశితంగా పర్యవేక్షిస్తోందని తెలిపారు. సభలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డిపై సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణలో రేపు మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి సొంత జిల్లా ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్ నేతలు అనేక రకాలుగా దౌర్జన్యాలకు తెగబడుతున్నారని ఆయన మండిపడ్డారు.

# వరుస అపచారాలు అయినా నోరు మెదపని పవన్ కళ్యాణ

గోడ కూలి ఏడుగురు, కాశీబుగ్గ తొక్కిసలాటలో తొమ్మిది మంది మరణించారని గుర్తు చేశారు. తాజాగా మహాశివరాత్రి వేళ శ్రీశైలం మల్లన్న స్వామి దర్శనానికి వచ్చే భక్తులపై లాఠీఛార్జ్ చేయడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని ఆయన ధ్వజమెత్తారు. ఒకవైపు కనీస సౌకర్యాలు కల్పించడంలోనూ, ఆలయాల్లో జరుగుతున్న వరుస దుర్ఘటనలను నివారించడంలోనూ ప్రభుత్వం విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్ని దారుణాలు జరుగుతున్నా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎందుకు నోరెత్తడం లేదని నిలదీశారు. శ్రీశైలంలో శివస్వాములపై లాఠీచార్జ్ కి పాల్పడ్డ ఏఎస్పీపై చర్యలు తీసుకోవడంతో పాటు నైతిక బాధ్యతగా హోంమంత్రి అనిత రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా ఏమన్నారంటే.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హిందూ దేవాలయాలకు వచ్చే భక్తులకు భద్రత లేకుండా పోతుంది. ఇప్పటికే పలుదఫాలుగా ఈ విషయం స్పష్టమైంది. శివరాత్రి పర్వదినాన వివిధ రాష్ట్రాల నుంచి లక్షలాది మంది శివభక్తులు శ్రీశైలం వస్తారు. తిరుమల తర్వాత శ్రీశైలం పెద్ద దేవస్థానం కావడంతో భక్తులు రద్దీ కూడా చాలా ఎక్కువగా ఉంటుంది. గతంలో కాలినడకన శైవ మాల ధరించి... శ్రీశైలం వచ్చే భక్తులకు 30-40 రోజుల వరకు దర్శనానికి అనుమతి ఇచ్చేవారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్ని 7 రోజులకే పరిమితం చేసి భక్తులు కాలినడకన వెళ్లే అవకాశం లేకుండా చేసింది. వాస్తవానికి రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి మాత్రమే కాకుండా.. పక్కనే ఉన్న తెలంగాణా, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా కాలినడకన శ్రీశైలం దర్శనానికి వస్తారు. అలాంటి భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. వారికి సౌకర్యాలు కల్పించలేదు సరికదా. భక్తులపై పోలీసులతో లాఠీచార్జ్ చేయించడం అత్యంత దుర్మార్గం. భక్తులకు రక్షణ కల్పించాల్సిన ఏఎస్పీ స్థాయి అధికారి వారిపై లాఠీ ఝులిపించడం అమానుషం. చిన్న పిల్లలకు, దివ్యాంగులకు, మహిళలకు కనీస సౌకర్యాలు కల్పించలేదు. భక్తులకు మంచినీళ్ళు ఏర్పాటు చేయడంలో కూడా ప్రభుత్వం విఫలమైంది. నిత్యం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పై బురదజల్లే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, హోంమంత్రి అనితలు దీనిపై ఏం సమాధానం చెబుతారు. తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను పూర్తిగా దెబ్బతీసిన చంద్రబాబు ప్రభుత్వం ఇప్పుడు శ్రీశైలం మల్లన్న దేవస్థానాన్ని కూడా భ్రష్టుపట్టించే పనిలో పడింది. మరోవైపు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా లక్షలాదిగా మాల ధారణతో మల్లన్నస్వామి దర్శనానికి వచ్చే భక్తులపై లాఠీలతో కొట్టి గాయపర్చడం ద్వారా ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారు? అంటే ఆదాయం కోసం మాలధారణపైనా నీచమైన వ్యాఖ్యానాలు చేసిన మీరా హిందువు? ఇలాంటి దుర్మార్గమైన పనులా మీరు చేసేది? స్థానిక కూటమి ఎమ్మెల్యే కాంట్రాక్టర్ల దగ్గర కమిషన్ తీసుకోవడం మినహా భక్తులకు కల్పించిన సౌకర్యాలు శూన్యం. భక్తులు ఎండ బారిన పడకుండా కనీసం చలువ పందిళ్లు ఏర్పాటుతో పాటు, తాగునీటి సరఫరా, రోడ్లపై మ్యాట్ లు వంటివేవీ ఏర్పాటు చేయకపోవడం దారుణం.

## పారిశుద్ధ్య పనులు పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీ హరిబాబు




**చిలకలూరిపేట ఫిబ్రవరి 10 అఖండ భూమి న్యూస్):** మున్సిపల్ కమిషనర్ పీ శ్రీహరిబాబు మంగళవారం పట్టణంలో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.గడియారం స్తంభం సెంటర్ వద్దనున్న అన్న క్యాంటీన్, కూరగాయల మార్కెట్ ప్రాంతాల్లో చెత్త తరలింపు, డ్రైనేజీ కాల్వలు, మార్కెట్ల పరిశుభ్రతను పరిశీలించి, పనులు మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు.అన్న క్యాంటీన్ లో తాగునీటి క్యాన్ లను, బబుల్స్ ను తనికి చేసి శుభ్రమైన తాగునీటినీ అందించాలని నిర్వాహకులకు సూచనలు చేశారు , చేపల/మటన్ మార్కెట్లను సందర్శించి, డ్రైనేజీ మరియు వ్యర్థాల తరలింపును పరిశీలించారు.మార్కెట్ ప్రాంతంలో దోమల నివారణకు ఫ్యాగింగ్ చేపట్టాలని శానిటరీ ఇనస్పెక్టర్ కు ఆదేశించారు,ఈ పర్యవేక్షణల ముఖ్య ఉద్దేశం, హెడ్ వాటర్ వర్క్స్ మరియు డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరచడం మరియు పట్టణంలో శుభ్రంగా ఉంచడం కోసమేనని మున్సిపల్ కమిషనర్ పీ శ్రీహరిబాబు తెలిపారుల.

## పుట్టినరోజు సందర్భంగా పేదలకు నూతన దుస్తులు పంపిణీ చేసిన నాగేశ్వరరావు.



**యర్రగొండపాలెం, ఫిబ్రవరి 10 (అఖండ భూమి న్యూస్):** కళా విభూషన్,ఎన్టీఆర్ జాతీయ రత్న అవార్డు గ్రహీత డాక్టర్ చిదెళ్ళ నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు ఆర్యవైశ్య టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.యర్రగొండపాలెం పట్టణంలోని స్థానిక అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు.అనంతరం నాగేశ్వరరావుతో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావు తన చేతుల మీదుగా 30 మంది పేదలకు నూతన దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు నాగేశ్వరరావు పేదలకు చేస్తున్న సేవ కార్యక్రమాలని అభినందించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొత్తమాసు సుబ్రహ్మణ్యం,గోళ్ళ సుబ్బారావు,మెడబలిమి అచ్యుతరావు,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ విహార్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి





**చిలకలూరిపేట ఫిబ్రవరి 10 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని, విజ్ఞాన్ విహార్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ నందు సిల్వర్ జూబ్లీ మరియు స్కూల్ వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థుల నృత్యాలను తిలకించి, వారికి బహుమతులను అందచేసిన మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు , ముందుగా మాజీ, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కు స్కూల్ యాజమాన్యం మరియు సిబ్బంది ఘనస్వాగతం పలికారు.అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ పిల్లలకు విద్యతో పాటు ఆటలపోటీలు, నృత్యాలు, లాంటి వాటిల్లో పాల్గొనేలా చేసి, వారి మనోధైర్యాన్ని, ఆత్మస్థైర్యాన్ని, పెంపొందించేలా చేసిన స్కూల్ యాజమాన్యాన్ని పుల్లారావు గారు అభినందించారు.. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ నెల్లూరి సదాశివరావు. పట్టణ విద్యా సంఘం సభ్యుల మైలవరపు శివానందకుమార్. పాఠశాల యాజమాన్యం , ఉపాధ్యాయ, ఉపాధ్యాయునీలు, అధ్యాపకేతర సిబ్బంది.విద్యార్థుల తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి రూ. 10వేలు ఆర్థిక సాయం చేసిన డాక్టర్ చల్లా.



**ఆలమూరు, ఫిబ్రవరి 10(అఖండ భూమి న్యూస్):** ఆత్రేయపురం గ్రామానికి చెందిన యాతం శ్రీనివాస్(అబ్బీస్) ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు ఆత్రేయపురం వెళ్లి మృతుని కుటుంబ సభ్యులకి పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేసినారు. మృతుని భార్య యాతం పద్మావతి, తల్లి సుబ్బలక్ష్మి, తండ్రి సూర్యనారాయణకు ధైర్యం చెప్పి ఏ సాయం కావాలన్నా ముందుంటామని వారికి భరోసా ఇచ్చిన డాక్టర్ చల్లా. కుటుంబ యజమానిని కోల్పోవడం చాలా బాధగా ఉందని వారిని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు మండల కాపు సంఘం ప్రెసిడెంట్ గొర్రిపూడి పెద్దకాపు, ఆలమూరు కాపు సంఘం ప్రెసిడెంట్ చల్లా నానాజీ, వైస్ ప్రెసిడెంట్ శ్రీపతి సూర్యనారాయణ, సెక్రటరీ ఎలుగుబంటి సాయిబాబు, ట్రెజరర్ గంటా వీర్రాజు, బట్టి విక్రమార్క దేవస్థానం మాజీ చైర్మన్ శ్రీపతి వీర్రాజు, బట్టి అప్పారావు తదితరులు కాపు సోదరులు పాల్గొని మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చిర్ల, డాక్టర్ చల్లా




**ఆలమూరు, ఫిబ్రవరి 10(అఖండ భూమి న్యూస్):** మండపేట నియోజకవర్గ వైయస్సార్ సిపి కో ఆర్డినేటర్,వైయస్సార్ సిపి పిఏసి సభ్యుడు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు సోదరుడు తోట సత్యనారాయణ ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకొని వైయస్సార్ సిపి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ను వెంకటాయపాలెంలోని ఆయన స్వగృహాని వెళ్ళి పరామర్శించి సత్యనారాయణ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.సత్యనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు.ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ను పరామర్శించిన వారిలో ఆలమూరు మండల వైస్ ఎంపిపి వాసంశెట్టి దుర్గాభవాని సాయిబాబా,షరీఫ్, పంచాయితీ బోర్డు వార్డు మెంబర్లు ఎలుగుబంటి బూరయ్య, ఎరుకొండ గణేష్,లంకె వెంకటరెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ శ్రీపతి వీర్రాజు, నార్గాని వీరబాబు,నార్గాని సెంథిల్ కుమార్, వైసిపి నాయకులు కోలా నాని, నాయుడు ప్రసాద్, రావాడ నాగబాబు, వెత్సా శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# మైనారిటీ విద్యార్థులు ఉచిత శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి"

టీడీపీ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ కరీం..విజ్ఞప్తి..

**చిలకలూరిపేట ఫిబ్రవరి 10 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనీ కూటమి ప్రభుత్వం మైనారిటీ విద్యార్థులకు పోటీ పరీక్షలలో ఉచిత శిక్షణ నిస్తోందనీ ఈ అవకాశాన్ని చిలకలూరిపేట నియోజకవర్గం లోని మైనార్టీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ కరీం మంగళవారం నాడు పత్రిక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు, నీట్, ఈఏపీసెట్ పరీక్షలకు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 45 రోజులపాటు ఉచిత శిక్షణ నిస్తుందని, నీట్, ఈఏపీ సెట్ పరీక్షలకు హాజరయ్యే మైనారిటీ విద్యార్థుల కోసం ఉచిత శిక్షణ ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమం అమలుకానుందనీ తెలిపారు,

**మైనారిటీ సంక్షేమ శాఖ నేతృత్వంలో...**

మైనారిటీ సంక్షేమ శాఖ నేతృత్వంలో, సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సీఈడీఎం) ద్వారా మైనారిటీ విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.



నీట్, ఈఏపీసెట్ పోటీ పరీక్షలలో ఉన్నతమైన మార్కులను సాధించి, మంచి ర్యాంకులతో వైద్య, ఇంజనీరింగ్, వ్యవసాయ, ఫార్మా తదితర అండర్ గ్రాడ్యుయేషన్(యూజీ కోర్సులు) కోర్సుల్లో అడ్మిషన్ పొందేందుకు వీలుగా మైనారిటీ విద్యార్థులకు ఉచిత శిక్షణను కూటమి ప్రభుత్వం అందించనుందనీ అన్నారు.

**ఉచిత శిక్షణను ఆన్ లైన్, ఆఫ్ లైన్**

ఈ యొక్క ఉచిత శిక్షణను ఆన్ లైన్, ఆఫ్ లైన్ విధానాలలో 45 రోజుల పాటు అందించడం జరుగుతుంది. నీట్, ఈఏపీసెట్ శిక్షణలో నిష్ణాతులైన అధ్యాపకుల చేత బోధనా తరగతులు నిర్వహిస్తాము. ఈ అవకాశాన్ని మైనారిటీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. శిక్షణ కార్యక్రమాల పూర్తి వివరాలకు సీఈడీఎం వెబ్ సైట్: www.apcedmmwd.org లేదా విజయవాడలోని సీఈడీఎం కేంద్ర కార్యాలయంలో సంప్రదించవచ్చు. అలాగే cedmap2017@gmail.com, ఫోన్ నెంబర్: 0866-2970567,మొబైల్ నెంబర్: 73867 89966 సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు. నని వారు తెలిపారు.

# శ్రీశైలంమహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై క్షుణ్ణ పరిశీలన

శ్రీశైలం దేవస్థానంలో భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి

జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆదేశాలు





**శ్రీశైలం ఫిబ్రవరి 10 (అఖండ భూమి న్యూస్):** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానానికి విచ్చేయు లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్అ,ధికారులను ఆదేశించారు. మంగళవారం శ్రీశైలం దేవస్థానంలో భక్తులకు కల్పిస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. దేవస్థానం ప్రారంభ ద్వారం నుండి భక్తుల క్యూ లైన్లు, క్యూ లైన్లలో ఏర్పాటు చేసిన త్రాగునీరు, అల్పాహార పంపిణీ కేంద్రాలు, శానిటేషన్ ఏర్పాట్లు తదితర అంశాలను చివరి వరకు పరిశీలించి, మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. శివ స్వాములు విశ్రాంతి తీసుకునే చంద్రావతి కళ్యాణ మండపాన్ని సందర్శించి అక్కడ కల్పించిన సదుపాయాలపై భక్తులను అడిగి తెలుసుకున్నారు. అలాగే గుడి వెలుపల ఉన్న క్యూ లైన్ల నుండి అమ్మవారి దర్శనం అనంతరం నిష్క్రమణ వరకు ఏర్పాటైన మార్గాలను తనిఖీ చేసి, భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అల్పాహారం, త్రాగునీరు, పారిశుధ్య ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు. భద్రత పరంగా ఎలాంటి లోపాలు తలెత్తకుండా ప్రతి భక్తుడిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ప్రధాన ద్వారం నుండి దర్శనం అనంతరం నిష్క్రమణ మార్గాల వద్ద డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు డి ఎఫ్ ఎం డి లు,ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా సమస్య తలెత్తిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి తెలిపారు. మహాశివరాత్రి పర్వదినాన భారీగా భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో అదనంగా చేపట్టిన ఏర్పాట్లను కూడా కలెక్టర్, ఎస్పీ పరిశీలించి అవసరమైన మార్గనిర్దేశం చేశారు. భక్తులు పోలీసు అధికారుల సూచనలను పాటిస్తూ తమ వాహనాలను ఇతరులకు ఆటంకం కలగకుండా నిర్ణీత పార్కింగ్ ప్రాంతాల్లో పార్కింగ్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీనివాసులు, దేవస్థాన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.5 కోట్ల ప్రత్యేక నిధులతో పట్టణంలో అభివృద్ధి పనులు : ప్రత్తిపాటి

రూ.52 లక్షలతో మూడు వార్డుల్లో నిర్మించనున్న సీసీరోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మాజీమంత్రి.

**చిలకలూరిపేట ఫిబ్రవరి 10( అఖండ భూమి న్యూస్):** 2014-19లో పట్టణంలో ఎక్కడా మట్టి రోడ్డు అనేది లేకుండా సీసీ రోడ్లు నిర్మించామని, భవిష్యత్ లో నివాసాలు విస్తరించే మారుమూల ప్రాంతాల్లో కూడా సీసీ రోడ్లు వేయించామని, నాడు పట్టణ ప్రజలు కోరిన విధంగా అన్ని రకాల అభివృద్ధి పనులు పూర్తి చేయించినట్టు మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలియచేశారు. పట్టణంలోని 12, 17 వార్డుల్లో రూ.32 లక్షలతో చేపట్టిన సీసీరోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులు, 14వ వార్డుల్లో రూ.20 లక్షలతో నిర్మించనున్న డ్రైన్ల పనులకు మంగళవారం ఆయన కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. 12 వార్డులో 43 సంవత్సరాల క్రితం నిర్మించిన రోడ్డు పూర్తిగా కుంగిపోవడంతో కొత్తగా సీసీ రోడ్డు నిర్మాణం, డ్రైన్లు, తాగునీటి వాటర్ లైన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు ఆయన చెప్పారు. . మొత్తం రూ.52 లక్షలతో ఈ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి ప్రజల ఛిరకాలకోరిక నెరవేర్చామని నెలరోజుల్లో మొత్తం పనులు పూర్తి చేయాలని అధికారులు, గుత్తేదారుకు స్పష్టమైన ఆదేశాలిచ్చినట్టు ప్రత్తిపాటి తెలియచేశారు.

**5 కోట్ల ప్రత్యేక నిధులతో పట్టణంలో అభివృద్ధి పనులు**




పట్టణంలో అభివృద్ధి పనులకు గాను పురపాలక శాఖ మంత్రి నారాయణ రూ.5 కోట్ల ప్రత్యేక జనరల్ ఫండ్ కేటాయించారని, ఆ నిధులతో రోడ్లు..డ్రైన్ల నిర్మాణం, తాగునీటి సరఫరా ఇతర మౌలిక వసతుల కల్పన పనులు పూర్తిచేస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కూటమిప్రభుత్వంలో సకాలంలో వారి సమస్యలు పరిష్కారమవుతున్నాయని ప్రత్తిపాటి తెలిపారు. గతంలో టీడీపీ ప్రభుత్వంలోనే పట్టణ వ్యాప్తంగా రోడ్లు, డ్రైయిన్లు, కమ్యూనిటీ భవనాలు, పాఠశాలలు, తాగునీటి సరఫరా వంటి అభివృద్ధి పనుల్ని యుద్ధప్రాతిపదికన పూర్తిచేసినట్టు ఆయన చెప్పారు. తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఎక్కడా ఒక్క చిన్న ఇటుక కూడా వేసింది లేదన్నారు.కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా,మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని,పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, డీఈ అబ్దుల్ రహీమ్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, జిల్లా నాయకులు బత్తినేని శ్రీనివాసరావు, అమరా రమాదేవి, జారినా సుల్తానా, టీడీపీ నాయకులు బేరింగ్ మౌలాలి, మద్దిబోయిన శివ, ముల్లా కరీముల్లా, సయ్యద్ వహాబ్, మురకొండ మల్లిబాబు, గట్టినేని విజయ్ సాయి, షేక్ బాజీ, పిల్లి లెనిన్, గెరా రాము, గట్టుపల్లి మాణిక్యారావు, పిల్లి ధనలక్ష్మి, షేక్ బారి, షేక్ బాజీ, బీడింగ్ కరీముల్లా, పుల్లగూర భరత్, చింతకాయల కోటి, వార్డు నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# ఆదివాసి జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి

నిరుద్యోగుల సంఘం డిమాండ్

**కొయ్యూరు(పాడేరు) అల్లూరి జిల్లా ఫిబ్రవరి 10 (అఖండ భూమి న్యూస్):** గిరిజన ప్రాంతంలో నిరుద్యోగుల కోసం జాబ్ క్యాలెండర్ను కూటమి ప్రభుత్వం ప్రకటించాలని ఆదివాసి గిరిజన నిరుద్యోగ సంఘం డిమాండ్ చేసింది మంగళవారం నిరుద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ సాగిన సత్యనారాయణ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆదివాసి స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ కన్వీనర్ సాగిన ధర్మన పడాల్, కో- కన్వీనర్ కూడ రాధాకృష్ణ లు మాట్లాడుతూ: ఆదివాసి ప్రాంతంలో ఆదివాసి జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి, ఆదివాసి ప్రాంత ఉద్యోగులు ఆదివాసీలతో భర్తీ చేయాలి, అసెంబ్లీ సమావేశాలలో జిఒ-3 రిజర్వేషన్ అమలు, స్పెషల్ డీఎస్సీ పై చర్చించాలని , గిరిజన నిరుద్యోగుల కోసం ప్రత్యేక డిఎస్సి ప్రకటించాలని ఆదివాసి నిరుద్యోగులు, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసీలకు చెందిన షెడ్యూల్డ్ ఏరియా ఉద్యోగ నియామకాల్లో జరుగుతున్న విషమై దశల వారి ఉద్యమం చేపట్టేందుకు నిరుద్యోగుల సంఘం సిద్ధపడుతుందని, దానికి ఆదివాసి స్పెషల్ ఈ సాధన కమిటీ సంపూర్ణ మద్దతు తెలియపరుస్తుంది. 100 శాతం ఉద్యోగ రిజర్వేషన్ తక్షణమే అమలు పై ఆర్డినెన్స్ జారీ చేయాలని, 2026 మెగా డీఎస్సీ లో ఆదివాసీ నిరుద్యోగులకు టీచర్స్ పోస్టులు కేటాయించాలని కోరారు. ఐదవ షెడ్యూల్డ్ పేరా 2 ప్రకారం రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేసే వరకు రాష్టంలో ఆర్డినెన్సు అమలు చేయాలని, ప్రభుత్వం విజ్ఞప్తి చేశారు. జిఒ-3 రిజర్వేషన్ సాధించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. 22 ఏప్రిల్ 2020లో ఆదివాసీల ఉద్యోగ రిజర్వేషన్ జిఒ-3 రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందన్నారు. అప్పటినుంచి ఆదివాసీలు జిఒ- 3 రిజర్వేషన్ కాపాడాలని, గిరిజన నిరుద్యోగులు కోసం ప్రత్యేక డిఎస్సి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వివిధ రూపాల్లో వినతులు, విజ్ఞప్తులు, నిరసనలు, ఆందోళనలు చేస్తున్నామన్నారు. ఈ క్రమంలో తాము అధికారంలోకి వస్తే జిఒ-3 రిజర్వేషన్ ను పునరుద్ధరిస్తామని 2024 జనవరి 20న అరకు ఎన్నికల సభలో ప్రతిపక్షనేతగా సిఎం చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. కోల్పోయిన ఉద్యోగ రిజర్వేషన్ కోసం ఆందోళనలు చేస్తున్నా సిఎం చంద్రబాబు హామీ నేటికీ అమలు చేయకపోవడం ఆదివాసీల హక్కులు, చట్టాలు, రిజర్వేషన్లపై నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. జిఒ-3 రిజర్వేషన్ కు ప్రత్యామ్నాయం చూపకుండానే ప్రభుత్వం మెగా డిఎస్ సి-2025 నిర్వహించడంతో



ఆదివాసి యువతకు దక్కాల్సిన ఉద్యోగాలు కోల్పోయి తీవ్ర ఆవేదన చెందుతున్నారని పేర్కొన్నారు. నిరసనలు, ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం జిఒ-3 రిజర్వేషన్ కి సంబంధించి ప్రత్యామ్నాయం చూపడంలో, ఆదివాసీల ఉద్యోగ అవకాశాలు కాపాడే రిజర్వేషన్ ప్రక్రియను వేగవంతం చేయడంలో ప్రభుత్వాలు ఆదివాసీల ఉద్యోగ రిజర్వేషన్ పై నిర్లక్ష్యం చేస్తోందని, పోరాటాలతోనే తమ హక్కులు, చట్టాలు, రిజర్వేషన్లను సాధించడం సాధ్యమవుతుందని, అన్ని సంఘాలు కలిసి ఉద్యమాలు ఉద్రిక్తం చేస్తామన్నారు. నిరుద్యోగుల సంఘం నాయకులు జోష్ణ కో కన్వీనర్ స్వాతి లత, కొకన్వీనర్ డిపి శంకర్, సాయి డీఎస్సీ సాధన కమిటీ జరిగిన ఈ కార్యక్రమంలో డిఎస్సి సాధన కమిటీ కన్వీనర్ భాను సిహెచ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

బుధవారం 11-02-2026

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి

ఈనెల 12న జరుగు సార్వత్రిక సమ్మెను బలపరచండి !

సింగరేణి గని కార్మిక సంఘం



**బెల్లంపల్లి ఫిబ్రవరి 10(అఖండ భూమి న్యూస్):** దేశంలో జరుగుతున్న ప్రైవేటీకరణ కాంట్రాక్టు కర్ణలను అడ్డుకోవడంలో జాతీయ కార్మిక సంఘాలు పూర్తిగా విఫలం అయ్యాయని,పైగా ప్రైవేటీకరణ కాంట్రాక్టు కరణ పాట్ల సింగరేణి పరిరక్షణ పట్ల వీరికున్న చిత్తశుద్ధి ఏ పాటిదో కార్మిక వర్గం అర్థం చేసుకోవచ్చు,కార్మిక సంఘాలు సమ్మెలో చేయిస్తే ఒప్పందాలు చేసుకున్న చరిత్ర ను జాతీయ సంఘాల నేతలు ముఖ్యంగా ఏఐటీయూసీ నేతలు మరిచినట్టు ఉన్నారు.సింగరేణి బొగ్గు బ్లాక్ ల వేలం పాటలను వ్యతిరేకిస్తూ చిన్న సంఘాల ఆందోళన కార్యక్రమాలు చేస్తుండగా సి అండ్ ఎం డి పిలుపునందుకొని సింగరేణి భవన్ కు చేరిన ఈ నాయకులు సింగరేణి భవిష్యత్తు,కొత్త గనులు పాత గనుల మూత లాంటి విషయాలతో స్టేటస్ రిపోర్టు చేతిలో పెడితే బసవన్న తలలూపి వచ్చిన ఈ జాతీయ సంఘాల నేతలు, తెలంగాణ డిప్యూటీ సీఎం గారికి సింగరేణి బొగ్గు గనుల వేలం పాటలకు నీ వ్యతిరేకం కాదు అని ప్రత్యుత్తరాలు నడిపించుకున్న మహానటులు ఏఐటీయూసీ తో పాటు మిగతా కార్మిక సంఘం నాయకులు లేరా ఈరోజు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక వర్గంపై చేస్తున్న దాడిని ఎదుర్కోవడానికి బలమైన కార్మిక ఉద్యమం అవసరమై ఉన్నది. చిన్న పెద్ద అనే ఈ గోలకు పోకుండా మిలిటెంట్ కార్మిక వర్గ పోరాటాలను నిర్మించాల్సినటువంటి అవసరం ఉన్నది. ముఖ్యంగా ఎన్ని పాలకవర్గ పార్టీలతో ఓట్లు సీట్లు పంచుకున్న పొత్తులు పెట్టుకున్న దేశవ్యాప్తంగా వస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను విధానాలను మార్పులను ఏఐటియుసి తోపాటు జాతీయ సంఘాలు ఇవి కూడా అడ్డుకోలేకపోయాయి అనేది వాస్తవ సత్యం.రాష్ట్ర ప్రభుత్వం కూడా బేషరతుగా కేంద్ర ప్రభుత్వ బొగ్గు గనుల వేలం పాటలను రాష్ట్రంలో రద్దు చేయాలని,సింగరేణి ఎక్స్ప్లోరిషన్ చేసిన బొగ్గు నిక్షేపాలున్న అన్ని బ్లాక్ లను సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిస్తున్నది.ఈ కార్యక్రమంలో ఎస్ జి కే ఎస్ సింగరేణి గణి కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు అంబాల మహేందర్, బెల్లంపల్లి ఏరియా నాయకులు ఎన్నం శంకర్,జిల్లాల మోహన్ తదితరులు పాల్గొన్నారు...

# డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి పోలింగ్ కేంద్రాలకు తరలుతున్న ఎన్నికల సామగ్రిని దగ్గరుండి పరిశీలించిన జిల్లా కలెక్టర్

పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి..

పోలింగ్ శాతం నివేదికలను సమయానుసారంగా అందించాలి..

రేపటి పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి..

వంద శాతం పోలింగ్ జరగాలి..

పోలింగ్ ఉదయం 7 00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు..

జిల్లా కలెక్టర్ ఄ జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్..







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 10 (అఖండ భూమి న్యూస్);** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యం లో జిల్లాలో రేపు బుధవారం (11వ తేదీ) న జరగనున్న పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రం లోని వ్యా కార్యాలయం లోని ాపవీజ గోడౌన్ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించి, ఎన్నికల సామగ్రి పంపిణీ ప్రక్రియను దగ్గరుండి పరిశీలించారు. కామారెడ్డి, బాన్సువాడ, బిచ్కుంద, ఎల్లారెడ్డి మున్సిపాలిటీలలో నిర్వహిస్తున్న 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాట్లు సజావుగా సాగుతున్నాయని తెలిపారు. పోలింగ్ ప్రక్రియ నిరంతరాయంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల అధికారులు ఎన్నికల సామగ్రిని సకాలంలో, సురక్షితంగా సంబంధిత పోలింగ్ కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. పోలింగ్ సిబ్బంది, భద్రతా సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతం చేయాలని సూచించారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అవసరమైన మౌలిక వసతులు అన్ని పోలింగ్ కేంద్రాల్లో కల్పించినట్లు తెలిపారు. జిల్లాలో స్వేచ్ఛాయుత, న్యాయమైన ఎన్నికలు నిర్వహించేందుకు యంత్రాంగం పూర్తిగా సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. పోలింగ్‌కు సంబంధించి సిబ్బందితో పాటు ఎన్నికల సామగ్రిని బస్సుల ద్వారా పోలింగ్ కేంద్రాలకు తరలించినట్లు తెలిపారు. విధులు నిర్వహించే అధికారులు పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని, ఏవైనా సమస్యలు తలెత్తితే తక్షణమే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎన్నికల అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ సామగ్రిని చెక్‌లిస్ట్ ఆధారంగా పరిశీలించుకోవాలని, పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న అనంతరం అవసరమైన అన్ని వస్తువులు తమ వద్ద ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని ఆదేశించారు. రిజర్వ్ కౌంటర్, స్పెషల్ కౌంటర్లలో పోలింగ్‌కు సంబంధించిన బ్యాలెట్ పేపర్లు, ఫారాలు, కవర్లు తదితర సామగ్రిని సరిచూసుకోవాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో రిపోర్టింగ్ అనంతరం జోనల్ అధికారులు రూట్ వారీగా పోలింగ్ సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు పంపించడంలో సహకరిస్తారని తెలిపారు. పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని బుధవారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని, పోలింగ్ ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ఉంటుందని, పోలింగ్‌కు ముందు మాక్ పోలింగ్ నిర్వహించాలని సూచించారు. పోలింగ్ విధులు నిర్వహించే అధికారులు తమ కేంద్రాలకు తరలి వెళ్లే సమయం నుంచి కౌంటింగ్ పూర్తి చేసి రిసెప్షన్ కేంద్రానికి చేరుకునే వరకు అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.

పోలింగ్ సిబ్బందికి అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజన వసతులు, బస్సు సౌకర్యం కల్పించినట్లు తెలిపారు.

కామారెడ్డి లో 49 వార్డులు
152 పోలింగ్ కేంద్రాలు
పురుషులు 48389
స్త్రీలు. 50907
ఇ+. 17
మొత్తం. 99313

ఎల్లారెడ్డి లో 12 వార్డులు,
పోలింగ్ కేంద్రాలు 24,
పురుషులు. 6321
స్త్రీలు. 6943
ఇ+. 1
మొత్తం. 13265

బాన్సువాడ లో 19 వార్డులు, 39 పోలింగ్ కేంద్రాలు
పురుషులు. 11578
స్త్రీలు. 12599
ఇస్త్ర. 11
మొత్తం. 24188

బిచ్కుంద 12 వార్డులు, పోలింగ్ కేంద్రాలు 24
పురుషులు. 6201
స్త్రీలు. 6556
ఇస్త్ర. 2
మొత్తం. 12759

గ్రాండ్ టోటల్ సంఖ్య 92 వార్డులు
239 పోలింగ్ కేంద్రాలు
పురుషులు. 72489
స్త్రీలు. 77005
ఇతరులు 31
మొత్తం. 149525

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధు మోహన్, ఆర్డీఓ వీణ, తహసిల్దార్ జనార్ధన్, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు కంచుకోటలా పోలీస్ బందోబస్తు

ప్రశాంత, నిష్పక్షపాత ఎన్నికలే లక్ష్యం --

జిల్లా ఎస్పీ డి.జానకి





**మహబూబ్‌నగర్. ఫిబ్రవరి 10. అఖండ భూమి న్యూస్ :** మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీల పరిధిలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీసులు కంచుకోటలా భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ డి.జానకి తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సమగ్ర భద్రతా ప్రణాళిక రూపొందించి భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో మొత్తం 82 వార్డుల పరిధిలో 143 పోలింగ్ లొకేషన్లు, 320 పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ జరగనున్నట్లు ఎస్పీ తెలిపారు. వీటిలో 87 కేంద్రాలను క్రిటికల్ పోలింగ్ లొకేషన్లుగా గుర్తించి ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో బీఎన్ఎస్ఎస్ చట్టం కింద సెక్షన్ 144 అమల్లో ఉంటుందని, ప్రజలు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎన్నికల రోజు నుంచి బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూమ్‌లకు చేరేవరకు పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తి సమాచారం కలిగి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో అమలు చేయాల్సిన నియమాలు, నిబంధనలను సిబ్బందికి వివరంగా తెలియజేసినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో సమస్యలు సృష్టించే వ్యక్తులు లేదా అవాంఛనీయ ఘటనలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో అనవసరంగా ఎవరినీ అనుమతించరాదని స్పష్టం చేశారు. సెల్‌ఫోన్లు, ఇంక్ బాటిల్స్ వంటి నిషేధిత వస్తువులు పోలింగ్ కేంద్రాలకు తీసుకురాకుండా కఠినంగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఏదైనా సంఘటన చోటుచేసుకున్నా వెంటనే స్పందించేందుకు మొబైల్ రూట్ టీమ్‌లను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ముఖ్యంగా క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక అప్రమత్తతతో విధులు నిర్వహించాలని పోలీస్ అధికారులకు సూచించారు. అసాధారణ పరిస్థితులు ఎదురైతే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ఎన్నికల బందోబస్తు కోసం మొత్తం 1148 మంది పోలీస్ మరియు అనుబంధ సిబ్బందిని వినియోగిస్తున్నట్లు ఎస్పీ వివరించారు. సిబ్బంది బాధ్యతాయుతంగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వహించి ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలకు అవకాశం ఇవ్వకుండా పనిచేయాలని జిల్లా ఎస్పీ డి.జానకి సూచించారు.

# 1.25 కోట్ల మంది హిందువులు పోరాడాలని నిర్ణయించుకుంటే...! ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు..!


బంగ్లా హిందువుల పోరాటానికి ప్రపంచ హిందువుల మద్దతు ఉంటుందన్న భగవత్

ముంబైలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా వ్యాఖ్యలు

బంగ్లాలో మైనారిటీలపై పెరిగిన హింసపై ఆందోళన

భారత్‌ను ఎవరూ బలహీనపరచలేరని స్పష్టీకరణ

జనాభా మార్పులపై గత ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శ




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 10 (అఖండ భూమి న్యూస్);** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ బంగ్లాదేశ్‌లోని హిందువుల పరిస్థితిపై కీలక వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్‌లో హిందువులు తమ హక్కుల కోసం పోరాడాలని నిర్ణయించుకుంటే, ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులందరూ వారికి అండగా నిలుస్తారని ఆయన భరోసా ఇచ్చారు. ముంబైలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ముంబైలోని వర్లీలో ఉన్న నెహ్రూ సెంటర్‌లో ‘100 ఇయర్స్ ఆఫ్ సంఘ్ జర్నీ: న్యూ హొరైజన్స్’ పేరిట రెండు రోజుల కార్యక్రమం జరిగింది. రెండో రోజైన ఆదివారం భగవత్ ప్రసంగించారు. “బంగ్లాదేశ్‌లో సుమారు 1.25 కోట్ల మంది హిందువులు ఉన్నారు. వారు అక్కడే ఉండి పోరాడాలని నిర్ణయించుకుంటే, ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులంతా వారికి సహాయం చేస్తారు” అని ఆయన స్పష్టం చేశారు. ఇటీవలి కాలంలో బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై, ముఖ్యంగా హిందువులపై దాడులు పెరిగాయని భగవత్ ఆందోళన వ్యక్తం చేశారు. గత ఏడాది జరిగిన ‘జూలై తిరుగుబాటు’, మాజీ ప్రధాని షేక్ హసీనా పదవీచ్యుతి తర్వాత ఈ హింస మరింత పెరిగిందన్నారు. ఈ దాడుల్లో ఎంతోమంది హిందువులు ప్రాణాలు కోల్పోయారని ఆయన గుర్తుచేశారు. ఇదే సందర్భంగా భారత్‌పై కూడా భగవత్ మాట్లాడారు. దేశంలో జనాభా మార్పులను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, కానీ ప్రస్తుత ప్రభుత్వం సరైన చర్యలు తీసుకుంటోందని అన్నారు. “ఇప్పుడు భారత్‌ను ఎవరూ బలహీనపరచలేరు. దేశాన్ని విడగొట్టాలని చూసేవారే విడిపోతారు” అని ఆయన హెచ్చరించారు. సంఘ్ ఎవరికీ వ్యతిరేకం కాదని, అధికారం కోసం పనిచేయదని, మరెవరినో నడిపించే రిమోట్ కంట్రోల్ అంతకన్నా కాదని పునరుద్ఘాటించారు. సంఘ్ నిధులు స్వయంసేవకుల నుంచే వస్తాయని, ఆర్ఎస్ఎస్ చీఫ్ పదవికి కులంతో సంబంధం లేదని భగవత్ స్పష్టం చేశారు.


# నడకదారిలో కైలాస ద్వారం నుండి శ్రీశైలం వచ్చే భక్తులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి





**శ్రీశైలం ఫిబ్రవరి 10 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలంమహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైలంలో భక్తులకు కల్పిస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీశైలంలోని కైలాస ద్వారం వద్ద ఉన్న నడకదారిని సందర్శించిన జిల్లా కలెక్టర్, పాదయాత్రగా శ్రీశైలం చేరుకుంటున్న భక్తులతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నడకదారిలో ఏర్పాటు చేసిన సౌకర్యాలు భక్తులకు సరిపడుగా ఉన్నాయా, ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయా అనే అంశాలపై భక్తుల అభిప్రాయాలు, సూచనలు సేకరించారు. భక్తుల ఆరోగ్య భద్రత దృష్ట్యా నడకదారిలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపుల నిర్వహణ, వైద్య సిబ్బంది అందుబాటు, అత్యవసర సేవల అమలు తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అలాగే టాయిలెట్ల శుభ్రత, శుద్ధమైన మంచినీటి సరఫరా, భోజన ఏర్పాట్లు, విశ్రాంతి కేంద్రాలు తదితర సౌకర్యాల అమలు పద్ధతులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పటిష్టంగా కొనసాగించాలని, చిన్న లోపం కూడా తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నడకదారిలో భక్తులు సురక్షితంగా, సౌకర్యవంతంగా ప్రయాణించి దర్శనానికి చేరుకునేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలం వచ్చే లక్షలాది భక్తులకు ఇబ్బందులు లేకుండా, ప్రశాంత వాతావరణంలో దర్శనం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

# ప్రభుత్వ న్యాయవాదులకు గుడ్ న్యూస్..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10 (అఖండ భూమి న్యూస్):** కేంద్రప్రభుత్వం తరఫున వివిధ కోర్టుల్లో వాదించే న్యాయవాదుల ఫీజులను కేంద్ర న్యాయశాఖ భారీగా పెంచింది. 11 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఈసవరణ జరిగింది. గ్రూప్-ఏ న్యాయవాదులకు ఫీజు ఒక కేసుకు రూ.13,500 నుంచి రూ.21,600కి పెరిగింది. గ్రూప్-బీ, గ్రూప్ -సీ న్యాయవాదులకు ఫీజు రూ.9,000 నుంచి రూ.14,400కి పెరిగింది. ఫిబ్రవరి 1, 2026 నుంచి అమల్లోకి వచ్చిన ఈ నిర్ణయం ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న వేలాది మంది ప్రభుత్వ ప్యానెల్ న్యాయవాదులకు లబ్ధి చేకూరనుంది.

# ప్రభుత్వంపై మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఘాటు విమర్శలు


మహబూబ్‌నగర్ బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో ప్రెస్ మీట్





**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 10 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో ప్రజా సమస్యలు పెరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత శ్రీనివాస్ గౌడ్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. మహబూబ్‌నగర్‌లోని బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రానికి దిశానిర్దేశం చేశాయని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. రైతులకు రైతుబంధు, రైతుబీమా, పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు, మహిళలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందంజలో నిలిచిందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న పాలనపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, పేద ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో ప్రజల్లో అసహనం పెరుగుతోందని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చిందని, తాగునీరు, సాగునీరు, రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధికి పలు కీలక ప్రాజెక్టులు అమలు చేశామని తెలిపారు. జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలు గుర్తుంచుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికప్పుడు పోరాటం కొనసాగిస్తుందని, ప్రజల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తామని శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ ప్రెస్ మీట్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పబ్జి ఆడుతుండగా 300 దాటిన బిపి మెదడు నరాలు చిట్లి మృతి..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 10 (అఖండ భూమి న్యూస్):** మేరఠ్ (ఉ శ్రీపి)కు చెందిన మహ్మద్ కైఫ్ (22) 4నెలలుగా పి యు జి బి గేమ్ కు అలవాటుపడ్డారు. శుక్రవారం హెడ్ఫోన్స్ పెట్టుకొని అర్ధరాత్రి వరకు ఆడుతూనే ఉన్నారు. ఒక్కసారిగా కుప్పకూలడంతో కుటుంబ సభ్యులు హాస్పిటల్కు తీసుకెళ్లారు. చెవులు, ముక్కు నుంచి రక్తం కారిన అతనికి ట్రీట్మెంట్ చేసినా ఆదివారం రాత్రి ప్రాణాలు కోల్పోయారు. మెంటల్ ప్రెజర్తో బిపి 300 దాటి బ్రెయిన్లోని నరాలు చిట్లి రక్తస్రావమైనట్లు డాక్టర్లు తేల్చారు.

# మృతురాలి పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బీర్ల





**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 10 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని పెద్ద కందుకూరు గ్రామానికి చెందిన కాళ్ళే సిద్ధమ్మ అనారోగ్యంతో సోమవారము నాడు మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల అయిలయ్య మంగళవారం నాడు సిద్ధమ్మ నివాసానికి వెళ్లి, ఆమె మృతదేహానికి పులామాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, మృతురాలి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

# నివేశ స్థలాలు పై విచారణ చేపట్టిన తాసిల్దార్



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 10 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలంలోని చిన్న పిఆర్సి తండా గిరిజనులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలనీ సిపిఐ నాయకత్వంలో గురువారం నాడు మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా చిన్న పిఆర్సి తండా ప్రజలకు డిప్యూటీ తాసిల్దార్ పదో తేదీ విచారణకు రావాల్సిందిగా నోటీస్ ఇచ్చినారు ఈరోజు అనగా మంగళవారం నాడు చిన్న పిఆర్సి తండా ప్రజలు తాసిల్దార్ విచారణకు హాజరడం జరిగింది ఈ సందర్భంగా తాసిల్దార్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ మా రెవిన్యూ పరిధిలో ప్రభుత్వ భూమిని గుర్తించి మీకు అనువైన స్థలం మంజూరు చేయుటకు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి జి గురునాథం నాయకత్వంలో ఈ విచారణ కార్యక్రమం జరిగింది చిన్న పిఆర్సి తండా సిపిఐ శాఖ కార్యదర్శి దేవసోతు మంత్ర నాయక్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా నివాసముంటున్నప్పటికీ మా గ్రామ ప్రజలకు ఇంటి స్థలాలు లేక సరైన ఇల్లు లేక పూరి గుడిసెల్లో ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ దుర్భర జీవితాలు గడుపుతున్నామని తాసిల్దార్ గారికి విన్నవించుకోడం జరిగింది ప్రభుత్వం స్పందించి మా బాధలు గుర్తించి మాకు నివాసయోగ్యమైన ఇంటి స్థలాలు మంజూరు చేయాలని మరియు నిలువ నీడలేని మాకు ప్రభుత్వం బిల్డింగులు నిర్మించి ఇవ్వాలని అర్జిదారులు అన్నారు .ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాడు సమితి జిల్లా కార్యదర్శి పూర్ణకంటి తిరుమలయ్య మాట్లాడుతూ చిన్న పిఆర్సి తండా ప్రజలకు ఇంటి స్థలాలు కొమరోలు రెవెన్యూ సర్వే నంబర్ 506/1 ప్రభుత్వ భూమి ఉంది సదరు భూమిని సర్వే చేసి తక్షణమే పట్టాలు మంజూరు చేయాలని తాసిల్దార్ కి విజ్ఞప్తి చేయడం జరిగింది ప్రభుత్వమే పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని ఆయన అన్నారు కార్యక్రమంలో చిన్న పిఆర్సి తండా నివాసులు దేవసోత్ మంత్రనాయక్ హరిబాబు నాయక్ హనుమాన్ నాయక్ హనుమాన్ నాయక్ ఆత్మ నాయక్ బాణావత్ మేగ్లీ భాయ్ భారతి భాయ్ పీకే బాయ్ ఆత్మా నాయక్ వస్త్రం నాయక్ హనుమాన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీశైలంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన కర్నూలు రేంజ్ డీఐజీ మరియు జిల్లా ఎస్పీ.

భక్తులు సంయమనం పాటిస్తూ దర్శనం చేసుకోవాలని భక్తులకు విజ్ఞప్తి.

ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు భక్తులు పోలీసు వారి సూచనలు తప్పనిసరిగా పాటించాలి.





**శ్రీశైలం ఫిబ్రవరి 10 (అఖండ భూమి న్యూస్):** జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలం నందు జరుగుచున్న మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారిని దర్శనం కొరకై దేశం నలుమూలల నుండి భక్తులు విచ్చేయుచున్న సందర్భంగా శ్రీశైల క్షేత్రం భక్తులతో రద్దీగా ఉండడం జరుగుతుంది. ఈ సందర్భంగా భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని శ్రీశైల క్షేత్రం నందు బందోబస్తు ఏర్పాట్లనుకర్నూల్ రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ ఐపీఎస్, తో పాటు నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపీఎస్, పరిశీలించడం జరిగింది. ఇందులో భాగంగా గుడి పరిసర ప్రాంతాలు, గుడి బయట ఏర్పాటుచేసిన క్యూలైన్లు మొదలుకొని స్వామి అమ్మవారి దర్శనం అనంతరం నిష్క్రమించే మార్గం వరకు ఏర్పాటు చేసిన క్యూలైన్లను మరియు శివ స్వాములు వేచి ఉండే చంద్రావతి కళ్యాణమండపం మరియు ప్రత్యేకంగా వారికి ఏర్పాటు చేసిన క్యూలైన్లు, పార్కింగ్ ప్రదేశాలలో స్వయంగా పర్యటించడంతోపాటు సి సి కెమెరాల ద్వారా భక్తుల రద్దీని వారి భక్తుల భద్రత ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. అనంతరం భద్రత దృశ్య ప్రతి ఒక్కరిని తనిఖీ చేయాలని గుడి ప్రవేశ మరియు నిష్క్రమణ ప్రాంతాలలో డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లను డి ఎఫ్ ఎం డి ,ఏర్పాటు చేసుకోవాలని, విధినిర్వహణలో ఉన్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని,ఏదైనా సమస్య ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి అధికారులకు పలు సూచనలు చేయడం జరిగింది. శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి దర్శనం నిమిత్తం విచ్చేయు భక్తులు ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు పోలీసు వారి సూచనలు పాటిస్తూ తమ వాహనాలను ఇతరులకు ఆటంకం లేకుండా పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే పార్కింగ్ చేసుకోవాలని రోడ్డుకిరువైపులా వాహనాలను నిలుపు రాదని విజ్ఞప్తి చేయడం జరిగింది

# అభివృద్ధి పనుల్లో ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వాలి

ఎంపీపీ అప్పలరాజు.



**జి.మాడుగుల ఫిబ్రవరి 10 (అఖండ భూమి న్యూస్):** అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టే ముందు ప్రజాప్రతినిధులకు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని, అలా చేయకుండా వ్యవహరిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఎంపీపీ ఎల్. అప్పలరాజు హెచ్చరించారు. జి.మాడుగుల మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో కొన్ని చోట్ల ప్రజాప్రతినిధులకు తెలియజేయకుండా అభివృద్ధి పనులు ప్రారంభించడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రజల చేత ఎన్నికైన ప్రతినిధుల అభిప్రాయాలు, సూచనలు పరిగణనలోకి తీసుకుంటేనే అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా అమలవుతాయని స్పష్టం చేశారు. ఇలాంటి నిర్లక్ష్య ధోరణి కొనసాగితే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాల్సి ఉంటుందని తెలిపారు. అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ పిలుపునిచ్చారు. మండల ప్రయోజనాలే లక్ష్యంగా అందరూ సహకారం అందించాలని అన్నారు. వేసవికాలం సమీపిస్తున్న దృష్ట్యా తాగునీటి సమస్యలు తలెత్తకుండా జల్ జీవన్ మిషన్ పనులను వేగవంతం చేయాలని సూచించారు. మరమ్మతులకు గురైన విద్యుత్ స్తంభాలను వెంటనే మార్చి కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని, ప్రమాదాలను నివారించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే సచివాలయాల్లో బదిలీపై వెళ్లిన సిబ్బంది స్థానాల్లో ఖాళీలు భర్తీ చేయకపోవడంతో అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయని సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. పీఎం జన్మన్ పథకం కింద మంజూరైన నిధులను త్వరగా విడుదల చేయాలని కూడా డిమాండ్ చేశారు. మండల అభివృద్ధే లక్ష్యంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే ప్రజలకు సకాలంలో ఫలితాలు అందుతాయని ఎంపీపీ అప్పలరాజు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ డేవిడ్ రాజు, తహసీల్దార్ రాజ్ కుమార్, వైస్ ఎంపీపీలు సత్యనారాయణ, కళ్యాణి, పీఐయు డీఈ మధు, ఎంఈవో బాబురావు, ఏటిడబ్ల్యువో నాగషిరీష, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ నాగభూషణం, డిప్యూటీ ఎంపిడిఓ సన్యాసిరావు, ఈఓపీఆర్‌డీ విజయలక్ష్మి, సీడీపీఓ కే.బి. చంద్రమణి దేవి, ఎంపీటీసీ

# హెచ్ ఐవీ పై అవగాహనలో భాగస్వాములవుతాం

లింక్ వర్కర్ డిఆర్పి సుధాకర్..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 10 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి గ్రామంలో వై ఆర్ జీ కేర్ లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో మంగళవారం హెచ్ ఐవీపై అవగాహన , నివారణపై అడ్వకసీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో లింక్ వర్కర్ డీఆర్పీ సుధాకర్ మాట్లాడుతూ.. హెచ్ ఐ వీ, సుఖ వ్యాధులు , టీబీ నివారణ విషయంలో తమ సంస్థ తరపున అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఆయా వ్యాధులపై సందేహాల కోసం 1097 కు ఫోన్ చేయాలని తెలిపారు. గ్రామంలో ఆయా వ్యాధుల నివారణకై గోడ రాతలతో ప్రచారం చేయటానికి పాలకవర్గ సభ్యులు తమ విరాళంతో సహకరించాలని కోరారు. గ్రామ సర్పంచ్ భీమాయల లక్ష్మీ రాజు,ఉప సర్పంచ్ స్వప్న లక్ష్మీ నారాయణ, పంచాయతీ కార్యదర్శి రాజేందర్లు మాట్లాడుతూ ... గ్రామంలో హెచ్ఐవి నివారణలో తమ వంతు భాగస్వామ్యం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పల్లె దవాఖాన ఎం ఎల్ హెచ్ పి డా. నీరంజాన్ , లింక్ వర్కర్ స్కీం సూపర్వైజర్ జ్యోతి, లింక్ వర్కర్ వరలక్ష్మి, ఆరోగ్య సిబ్బంది, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# రైతు భరోసా, పోలింగ్ కు ముందే నిధుల

# జమ ఒక్కొక్కరి ఖాతాలో రూ 6 వేలు..!?




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 10 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఈ రోజుతో ముగియనుంది. 11వ తేదీన పోలింగ్ జరగనుంది. ఇదే సమయంలో ప్రభుత్వం వ్యూహాత్మక నిర్ణయాలు అమలుకు సిద్ధమైంది. రైతులు వేచి చూస్తున్న రైతు భరోసా నిధుల విడుదల పైన ఆసక్తి కర నిర్ణయం తీసుకుంది. పోలింగ్ కు ముందే రైతుల ఖాతాల్లో రూ 6 వేలు చొప్పున రైతు భరోసా నిధుల జమ చేసేలా కార్యాచరణ సిద్దం అయినట్లు తెలుస్తోంది. ఈ మేరకు నిధులను ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. ఇప్పుడు ఈ నిర్ణయం రాజకీయంగా ఆసక్తిని పెంచుతోంది. తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రైతు భరోసా నిధుల విడుదలకు లైన్ క్లియర్ అయింది. రైతుల ఖాతాల్లో జమ ముహూర్తం ఖరారైంది. మున్సిపల్ ఎన్నికల వేళ ఈ నిధుల జమ పైన ప్రభుత్వం వ్యూహాత్మకంగా నిర్ణయం తీసుకుంది. ఇందుకు కావాల్సిన నిధులను ప్రభుత్వం బహిరంగ మార్కెట్ నుంచి పెద్ద మొత్తంలో రుణం తీసుకోనుంది. ఈ మేరకు ఆర్బీఐకి రూ.9వేల కోట్ల రుణం కోసం ఇండెంటు పెట్టింది. ఇందులో.. 13 ఏళ్ల కాల పరిమితితో రూ.2వేల కోట్లు, 16 ఏళ్ల కాల పరిమితితో రూ.2వేల కోట్లు, 21 ఏళ్ల కాల పరిమితితో రూ.2,500 కోట్లు, 27 ఏళ్ల కాల పరిమితితో రూ.2,500 కోట్ల మేర రుణాన్ని తీసుకోనుంది. ఈ నెల 10న ఆర్‌బీఐ నిర్వహించే ఈ-వేలం ద్వారా ఈ అప్పు ప్రభుత్వ ఖజానాలో జమ అవుతుంది. ఆ తదుపరి రైతుల ఖాతాలకు సొమ్మును బదిలీ చేసే అవకాశముంది. ఇంత పెద్ద మొత్తంలో మార్కెట్ నుంచి ప్రభుత్వం ఎప్పుడూ రుణాలను సేకరించలేదు. తాజాగా సీఎం రేవంత్ రైతు భరోసా పథకం కింద రూ.9వేల కోట్లను పంపిణీ చేస్తామంటూ ఇప్పటికే స్పష్టం చేసారు.

**మున్సిపల్ పోలింగ్ వేళ నిధుల జమ..!**

దీంతో.. ఇక ఇప్పుడు ఈ నిధులను రైతు భరోసా కింద విడుదలకు నిర్ణయించినట్లు తెలుస్తోంది. యాసంగి సీజన్‌లో పంపిణీ చేయడానికి వ్యవసాయ శాఖ రైతుల జాబితాను సిద్ధంచేసింది. పదో తేదీన ఆర్బీఐ నుంచి ప్రభుత్వ ఖాతాలోకి నిధులు వచ్చిన వెంటనే.. 11వ తేదీన అర్హులైన వారి ఖాతాల్లో జమ అయ్యే అవకాశం కనిపిస్తోంది. అదే రోజున మున్సిపల్ ఎన్నికల పోలింగ్ జరగనుంది. దీంతో.. పోలింగ్ ప్రారంభానికి ముందే రైతుల ఖాతాల్లో నిధుల జమ అయ్యే అవకాశం ఉందని సమాచారం. బికాగా.. పోలింగ్ వేళ ఈ నిధులను విడుదల చేసేందుకు రాజకీయంగా ఏమైనా అభ్యంతరాలు ఉంటాయా అనేది స్పష్టత రావాల్సి ఉంది. అయితే.. ఈ పథకం ఇప్పటికే అమలు చేస్తున్నది కావటంతో ఎన్నికల సంఘం నుంచి అభ్యంతరాలు ఉండే అవకాశం లేదని చెబుతున్నారు. దీంతో.. పదో తేదీన ప్రభుత్వ ఖాతాల్లోకి నిధులు జమ అయిన వెంటనే.. ఈ రోజు నుంచే రైతుల ఖాతాల్లోకి నిధుల జమ ప్రారంభించేలా కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో.. ఈ నిధుల కోసం వేచి చూస్తున్న రైతుల కు భరోసా నిధులు జమ ఖాయంగా కనిపిస్తోంది.

# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది క్రమశిక్షణతో నిబద్ధత తో విధులు నిర్వర్తించాలి

జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపిఎస్

జాడి దిలీప్ కుమార్ జిల్లా ఇంచార్జి.




**ఆసిఫాబాద్ ఎఫిబ్రవరి 10 (అఖండ భూమి న్యూస్):** కొమురంభీం(ఆసిఫాబాద్ )జిల్లా,లో,మున్సిపల్ ఎన్నికల విధులను నిర్వర్తిస్తున్న పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పూర్తి అప్రమత్తతతో, నిబద్ధతతో విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ నితిక పంత్, ఐపీఎస్ ఆదేశించారు. రేపు జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈరోజు కాగజ్‌నగర్ పట్టణంలోని లారీ చౌక్ సమీపంలో ఉన్న బి.ఎం.ఎస్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ నితిక పంత్, ఐపీఎస్, పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎన్నికల విధులపై సమగ్ర బ్రీఫింగ్ (దిశా నిర్దేశం) చేశారు. ఎన్నికల సమయంలో పాటించాల్సిన భద్రతా చర్యలు, ప్రజా శాంతిభద్రతల పరిరక్షణ, చట్టబద్ధమైన విధుల నిర్వహణపై స్పష్టమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ అధికారులను, సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అనుచిత కార్యకలాపాలు, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. గుంపులుగా తిరగడం, ప్రలోభాలకు గురిచేయడం లేదా ఓటర్లను బెదిరించే చర్యలకు తావు లేకుండా నిరంతర పహారా నిర్వహించాలని ఆదేశించారు. అధిక ప్రాధాన్యత గల మరియు సున్నిత పోలింగ్ కేంద్రాలలో అదనపు బలగాలను నియమించిన నేపథ్యంలో మరింత అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల చుట్టుపక్కల 100 మీటర్ల పరిధిలో 163 బి ఎన్ ఎస్ ఎస్. అమలులో ఉన్నందున, నలుగురికి మించి వ్యక్తులు గుమికూడకుండా కఠినంగా పర్యవేక్షించాలని సూచించారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి వెనుకంజ ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రజలు భయభ్రాంతులు లేకుండా, స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీస్ సిబ్బంది మర్యాదపూర్వకంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. డ్యూటీ ముగిసే వరకు ఎవరూ తమ విధి స్థలాన్ని విడిచిపెట్టకూడదని, పోలింగ్ అనంతరం బ్యాలెట్ యూనిట్లు, ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్‌కు తరలించే సమయంలో, అలాగే స్ట్రాంగ్ రూమ్ వద్ద పూర్తిస్థాయి భద్రత కల్పించాలని ఆదేశించారు. అదేవిధంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకున్నా వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని, సమన్వయంతో విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టీజీవో ముందుంటుంది


టీజీవో డైరీ--2026 ఆవిష్కరణ కార్యక్రమంలో ఏలూరి శ్రీనివాసరావు టీజీవో సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షులు




**భద్రాచలం, ఫిబ్రవరి 10 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీజీవో) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డైరీ--2026 ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం రాత్రి భద్రాచలం హరిత హోటల్‌లో జిల్లా అధ్యక్షులు సంగం వెంకట పుల్లయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముందుగా చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం అతిథులు, ఆహ్వానితులను ఆకట్టుకుంది. వారి ప్రతిభను అభినందిస్తూ ముఖ్య అతిథి చిన్నారులకు శాలువాలు కప్పి,మెమెంటోలు అందజేసి ప్రశంసించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ...జిల్లా కలెక్టర్ సమర్థవంతమైన పర్యవేక్షణలో జిల్లాలోని అన్ని విభాగాల గెజిటెడ్ అధికారులు తమ వృత్తిపరమైన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ,టీజీవో అసోసియేషన్‌కు బలమైన వెన్నుదన్నుగా నిలుస్తున్నారని అన్నారు.అలాగే అసోసియేషన్‌ను మరింత పటిష్టంగా తీర్చిదిద్దేందుకు జిల్లా కార్యవర్గం చురుకైన పాత్ర పోషిస్తున్నదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షులు, టీజీఈజేఏసీ సెక్రటరీ జనరల్, డైనమిక్ లీడర్ శ్రీ ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ...ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ ఆర్థిక బకాయిలను ప్రభుత్వం విడతల వారీగా విడుదల చేస్తున్నదని తెలిపారు. మెడికల్ బిల్స్,సప్లిమెంటరీ బిల్స్‌ను పెండింగ్ లేకుండా క్లియర్ చేస్తున్నదని, అలాగే సరెండర్ లీవ్స్,గ్రాట్యుటీ,పెన్షనర్స్ బెనిఫిట్స్ వంటి అంశాలను ప్రస్తుతం నెలకు విడుదల చేస్తున్న రూ.750 కోట్లను రూ.1500 కోట్లకు పెంచి వీలైనంత త్వరగా పూర్తిగా చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని టీజీఈజేఏసీ ద్వారా డిమాండ్ చేసినట్లు వెల్లడించారు.ఉద్యోగుల హెల్త్ కార్డు అమలుపై ప్రభుత్వం అతి త్వరలో నిర్ణయం తీసుకోనున్నదని, అలాగే పీఆర్‌సీ అమలు కోసం కూడా తీవ్రంగా కృషి జరుగుతున్నదని తెలిపారు. డిపార్ట్మెంట్ వారిగా ఉన్న సమస్యల్లో ఇప్పటికే అనేక వాటిని పరిష్కరించినట్లు,ముఖ్యంగా చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న డిపార్ట్మెంటల్ ప్రమోషన్ కమిటీలను నిర్వహించి అనేక విభాగాల్లో ప్రమోషన్లు సాధించామని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో కొంత జాప్యం జరిగిందని,ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే మిగిలిన సమస్యలను టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గెజిటెడ్ అధికారుల కోసం ప్రత్యేక కార్యాలయ భవనం, భద్రాచలంలో దేవస్థానానికి విచ్చేసే అధికారుల సౌకర్యార్థం గెస్ట్ హౌస్ ఏర్పాటు చేయాలని సూచించారు. శ్రీరామనవమి,ముక్కోటి వంటి ముఖ్యమైన సందర్భాలలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చే అధికారులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు.ఈ దిశగా జిల్లా కార్యవర్గం కృషి చేయాలని సూచించారు. అనంతరం టీజీవో సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు మరియు ఇతర అతిథుల చేతుల మీదుగా టీజీవో డైరీ--2026ను అధికారికంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వి.మహేష్ కార్యదర్శి నివేదికను వినిపించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు,మోదుగు వేలాద్రి,అసోసియేట్ అధ్యక్షులు బి.దస్రు,కోశాధికారి జె.తిరుపతి, ఖమ్మం టీజీవో నాయకులు రాంబాబు,డా.విజయ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా అధ్యక్షురాలు బి.సులోచన రాణి, కన్వీనర్ ఎం.రాణి,సెంట్రల్ అసోసియేషన్ మహిళా విభాగం అసోసియేట్ సెక్రటరీ పి.నీరజ, కార్యవర్గ సభ్యులు శేషు ప్రసాద్, జిల్లా అసోసియేషన్ ఆఫీస్ బేరర్స్ కె.జమలా రెడ్డి,ఆర్.రాజి రెడ్డి, ఎన్.తిరుమలేష్,ధనియాల వెంకటేశ్వర్లు,చంద్రమోహన్,బండి వెంకటేశ్వర్లు,కే.ఎస్.ఎన్. మూర్తి, లక్ష్మణ్ రావు,నందికొండ వెంకన్న, నరేందర్,వై. సురేందర్ రెడ్డి, నాగరాజు,రమేష్,ఎన్.కనక దుర్గ,పోలవరపు పద్మ, గుప్త, రాజు,డా.ఆనంద రావు,దినేష్ కుమార్,తార,పోచాలరావు, గరుడాచలం తదితరులు, వివిధ డిపార్ట్మెంట్ల ఫోరం అధ్యక్షులు, కార్యదర్శులు,గెజిటెడ్ అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి

సమ్మె విజయవంతం కోసం దేవనకొండలో బైక్ ర్యాలీ...





**దేవనకొండ ఫిబ్రవరి 10 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ లేబర్ కోడ్ల రద్దు కోసం ఫిబ్రవరి 12 న కేంద్ర కార్మిక సంఘాలు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెలో భాగంగా దేవనకొండ మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ ఎఐటియుసి జిల్లా నాయకులు నరసరావులు మాట్లాడుతూ ..బ్రిటీష్ కాలంలో అనేక పోరాటాలు, త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాల స్థానంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలు మార్చింది. కార్మిక, రైతు హక్కులను కాలరాస్తోందన్నారు. నాలుగు లేబర్ కోడ్ల అమలు ద్వారా దేశంలో కార్మిక వర్గానికి రావాల్సిన అనేక మౌలిక సదుపాయాలు, కనీస వేతనాలు, యూనియన్ రిజిస్ట్రేషన్లు అందే పరిస్థితి లేదన్నారు. కార్మికులు ప్రశ్నించే తత్వాన్ని కోల్పోయే ప్రమాదకర చట్టాలను ఈ ప్రభుత్వం తీసుకొస్తుందని, మాట్లాడే స్వేచ్ఛను హరిస్తోందన్నారు. వీటిని తిప్పి కొట్టేందుకే కార్మిక సంఘాలు ఐక్య పోరాటాలు నిర్వహించాలని కోరారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కోట్లాదిమంది కార్మికులకు రావాల్సిన సంక్షేమ బోర్డు నిధులు ఇంతవరకు అందలేదని విమర్శించారు. స్కీమ్ వర్కర్లు అయిన ఆశా, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు కనీస వేతనశీ ఇవ్వాలి. కనేత వేతన చట్టం అమలు చేయాలి. మోదీ సర్కార్ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తోందన్నారు. ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచింది. ఇది కార్మిక వ్యతిరేక ప్రభుత్వమని విమర్శించారు. ఈ తరుణంలో కోట్లాది మంది కార్మికులు ఫిబ్రవరి 12 న చేపట్టే సార్వత్రిక సమ్మెలో కార్మికులందరు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక , వ్యవసాయ కార్మిక, యువజన, విద్యార్థి సంఘాల నాయకులు యూసుఫ్, నాగేష్,నాగేంద్ర, రాజశేఖర్ కృష్ణ, నరేష్,రవి,భాస్కర్, వీరంజి,కోదండ,బాషా, రామంజి,నాగరాజు,రంగడు, కాంతయ్య,రాము, సోమశేఖర్,రాజు,సుధాకర్, కుమార్, చిన్న రాయుడు తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

బుధవారం 11-02-2026

# పదవీ గండమే టీమ్ 11 ను అసెంబ్లీ గడప తొక్కిస్తోంది : ప్రత్తిపాటి

తన పాలనలో పురుడుపోసుకున్న మహాపాపాలు,
కుంభకోణాలు జగన్ స్పందన కోసం
ఎదురుచూస్తున్నాయి
గతంలో తమకు జీతాలతో పనిలేదన్న జగన్..ఇప్పుడు
ఎందుకు అసెంబ్లీకి వస్తున్నాడో చెప్పాలి
వైసీపీ నేతలు ఆందోళన చెందాల్సింది జగన్
భద్రతపైకాదు.. ప్రజల భద్రతపై

**చిలకలూరిపేట ఫిబ్రవరి 10 (అఖండ భూమి న్యూస్):** పదవీ గండమే టీమ్ 11ను అసెంబ్లీ గడప తొక్కేలా చేస్తోంది. తమను గెలిపించిన ప్రజల్ని పట్టించుకోని ప్రజాప్రతినిధుల్ని ఉపేక్షించకూడదన్న స్పీకర్ నిర్ణయమే.. జగన్ ఢ టీమ్ ను ఒక్కరోజు అసెంబ్లీకి వచ్చేలా చేసిందనే చెప్పాలి. ఉన్న ఎమ్మెల్యే పోస్టు కూడా ఊడితే.. ప్రజల్లో మరీ చులకన అవుతామన్న భయంకూడా మరో కారణం. ప్యాలెస్ లు, విలాసాలపై ఉన్న మోజులో పదోవంతు కూడా జగన్ కు ప్రజాసమస్యలపై లేకపోవడం విచారకరం. ఎన్నికలప్పుడు తప్ప మరెప్పుడూ తనకు ప్రజలతో పనిలేదని తన చర్యలతో జగన్ పదేపదే నిరూపిస్తున్నాడు. గతంలో తమకు జీతాలతో పనిలేదు...స్పీకర్ ఏ నిర్ణయం తీసుకున్నా వుయ్ డోంట్



కేర్ జగన్.. ఇప్పుడు ఏ ఉద్దేశంతో, ఎవరిని ఉద్ధరించడానికి అసెంబ్లీకి వస్తున్నాడో ప్రజలకు సమాధానం చెప్పాలి.

**జగన్ భద్రతపైకాదు..ప్రజల భద్రతపై...**

తనను దారుణంగా ఓడించారన్న విద్వేషంతోనే, జగన్ పరామర్శల పేరుతో ప్రజల ప్రాణాలు తీస్తున్నాడు. జగన్ వైఖరిపై సొంత పార్టీనేతలే పెదవి విరుస్తున్నారు. ఒక్కరిని పరామర్శించడానికి గంటల తరబడి ప్రయాణం.. కావాలనే రోడ్లపై విన్యాసాలు చేయడం.. బతిమాలి.. ప్రలోభపెట్టి తీసుకొచ్చిన కార్యకర్తల ప్రాణాల మీదకు తీసుకురావడం వంటి చర్యలతో ఏం చేయాలో పాలుపోక వైసీపీనేతలు తలలు పట్టుకుంటున్నారు. వైసీపీ నేతలు ఆందోళన చెందాల్సింది జగన్ భద్రతపై కాదు.. ప్రజల భద్రతపై. జగన్ బయటకు వస్తే తమకే ముప్పు ముంచకొస్తుందో..ఏ అమాయకుడు ప్రాణం ఎప్పుడు పోతోందనన్న భయాందోళనలో ప్రజలున్నారనే నిజాన్ని వైసీపీనాయకులు గ్రహించాలి.

**కుంభకోణాలు జగన్ అసెంబ్లీ స్పందన కోసం ఎదురుచూస్తున్నాయి**

తన ఐదేళ్ల పాలనలో పురుడుపోసుకున్న మహాపాపాలు, భారీ కుంభకోణాలు జగన్ స్పందన కోసం ఎదురుచూస్తున్నాయి. తమతో తనకున్న అనుబంధాన్ని స్వయంగా జగనే అసెంబ్లీ సాక్షిగా బయటపెట్టాలని గగ్గోలు పెడుతున్నాయి. కల్తీనెయ్యి మహాపాపంలో తనకు తానేక్లీన్ చిట్ ఇచ్చుకున్నజగన్ కు వైవీ సుబ్బారెడ్డి వ్యాఖ్యలు షాక్ ఇచ్చాయనే చెప్పాలి. కల్తీనెయ్యి పాపంలో తన ప్రమేయం లేదని తనకేం తెలియదని బయట బుకాయిస్తున్న జగన్..సభలో ఆ అంశంపై మాట్లాడాలని రాష్ట్ర ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. కల్తీనెయ్యి, పరకామణి చోరీ సహా తిరుమల కేంద్రంగా తన హాయాంలో జరిగిన మహా పాపాలపై చట్టసభలో జగన్ నోరు విప్పాలి. అని మాజీమంత్రి ఒక ప్రకటనలో ప్రత్తిపాటి డిమాండ్ చేశారు.

# సిటీ స్టైల్ జిమ్ లో సీఎం కప్ సెకండ్ ఎడిషన్ లో భాగంగా పవర్ లిప్టింగ్ జిల్లా స్థాయి క్రీడా ఎంపిక పోటీలు

– జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి.

**భద్రాచలం, ఫిబ్రవరి 10 (అఖండ భూమి న్యూస్):** శీసీఎం కప్ సెకండ్ ఎడిషన్ లో భాగంగా మంగళవారం భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ సెంటర్ నందు జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ ఎంపిక పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,స్థానిక సర్పంచ్ పూనెం కృష్ణ విచ్చేసి రిబ్బన్ కటింగ్ చేసి అనంతరం వారు మాట్లాడుతూ...గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గ్రామీణ స్థాయి క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసి ప్రపంచ స్థాయి క్రీడా పోటీలలో పాల్గొనే లక్ష్యం దిశగా ఆయన ఈ సీఎం కప్ పోటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ...భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవి రామిరెడ్డి ఏజెన్సీ ఏరియాలో పవర్ లిఫ్టింగ్ రంగంలో అనేక సంవత్సరాలుగా ఎంతోమంది క్రీడాకారులను జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయిలలో కాకుండా మూడం వంశి అనే గిరిజన క్రీడాకారుడిని ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో కూడా గెలుపొందడానికి అవసరమైన శిక్షణ మరియు, ఆర్థిక లావాదేవీలను కూడా సమకూర్చి ఇంటర్నేషనల్ పోటీలలో బంగారు పతకాలు సాధించేలా చేసి తెలంగాణ రాష్ట్ర కీర్తి ప్రతిష్టలను పెంచే విధంగా కృషి చేసినటువంటి వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే భద్రాచలం సిటీ స్టేల్ జిమ్ కోచ్ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి అని సందర్భంగా తెలియజేస్తున్నాను. అంతేకాకుండా



భద్రాచలం సిటీ జిమ్ 73 సంవత్సరాల పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు డివి శంకర్రావు గుండెకు బైపాస్ సర్జరీ అయినప్పటికీ లెక్కచేయకుండా శరీరానికి వయసు అడ్డు కాదని నిరూపించిన అటువంటి వ్యక్తి డివి శంకర్రావు అని తెలిపారు . అంతేకాకుండా బెస్ట్ ఆఫ్ ఇండియా రికార్డ్ సంస్థ, ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థ, గ్రేట్ ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థ, ఇప్పటివరకు ఈ మూడు సంస్థలు ఇండియాలో బైపాస్ అయిన 73 సంవత్సరాల వయసులో నాలుగు బంగారు పతకాలు సాధించిన వ్యక్తిగా డివి శంకర్రావు అద్భుత ప్రతిభను కనబడుటమే కాకుండా తెలంగాణ రాష్ట్రానికి ఎంతో కీర్తిని తెచ్చి పెట్టారు అని చెప్పి తెలిపారు. అతనికి కఠోర శిక్షణ




ఇచ్చినటువంటి కోచ్ జివి రామిరెడ్డిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు,స్థానిక సర్పంచ్, పూనెం కృష్ణ,మహంతి వెంకటకృష్ణాజి,అబ్దుల్ ఫరూఖ్, డివి శంకర్రావు,కావేటి రమేష్, కోమండ్ల వేణు మామిడి భూమిక, నిశాంత్,పవన్ మరియు జిల్లా క్రీడాకారులు పాల్గొనడం జరిగింది.

# 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

రైతు సంఘం జిల్లా బాలరాజు....

**ఆత్మకూర్ ఎం ఫిబ్రవరి 10. (అఖండభూమి న్యూస్):** కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేసేందుకు అన్ని వర్గాల ప్రజలకు ముందుకు రావాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజ్ గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండల కేంద్రంలో రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ద్వారా కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం దేశంలోని రైతాంగాన్ని దెబ్బతీసే విధంగా 2025 విత్తన సవరణ చట్టం తీసుకువచ్చిందని ఆరోపించారు. ఈ విధానం ద్వారా దేశంలోని,



తెలంగాణ రాష్ట్రంలో విత్తన ఉత్పత్తి సంస్థలు మన దేశ రైతాంగం తో పాటు ప్రపంచంలోని 20 దేశాలకు విత్తనాలను ఉత్పత్తి చేసే స్థాయిలో అభివృద్ధి జరగనుందని తెలిపారు. విత్తన రంగంలో 100% విదేశీ బహుళ జాతి సంస్థల పెట్టుబడులను ఆమోదించడంతో మన దేశీయ రైతాంగం నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ సవరణ చట్టం తీసుకువచ్చి వ్యవసాయ రంగంలో కార్పోరేట్ సంస్థలకు అవకాశాలు కల్పించడం ద్వారా ప్రభుత్వం రైతాంగం బోరు బావులకు విద్యుత్తు మీటర్లు బిగించి, విద్యుత్ బిల్లులను వసూలు చేయడం ద్వారా రైతాంగం తీవ్రంగా నష్టపోనిందని తెలిపారు. విద్యుత్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా రైతాంగం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్మిక చట్టాలను తుంగలో తొక్కి 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి, కార్మికుల హక్కులను కాలరాస్తోందని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా అన్ని వర్గాల ప్రజలు సంఘటితమై, పెద్ద ఎత్తున ఉద్యమించి, ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, వృత్తిదారుల సంఘం మండల కన్వీనర్ వేముల బిక్షం, నాయకులు నరేందర్, నరేష్, ఏపూరి బుగ్గ రాములు, తదితరులు పాల్గొన్నారు....

# సార్వత్రిక సమ్మెకు మధ్యతరగతి ఉద్యోగుల ఏకగ్రీవ మద్దతు

ఫిబ్రవరి 12న మహా ప్రదర్శన విజయవంతం
చేయాలని పిలుపు
మధ్యతరగతి ఉద్యోగులు

**మహబూబ్ నగర్. ఫిబ్రవరి 10. అఖండ భూమి న్యూస్ :** సార్వత్రిక సమ్మెకు సంఘీభావంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మంగళవారం శ్రేయ అపార్ట్మెంట్లో నిర్వహించిన మధ్యతరగతి ఉద్యోగుల రౌండ్ టేబుల్ సమావేశంలో కార్మిక, ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల ప్రతినిధులు పాల్గొని పలు కీలక తీర్మానాలు చేశారు. ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పి. తిరుమలరెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ వి. రాజేశ్వర్, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కలమంద రామదాసు, తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర నాయకుడు ఎన్. కిష్టయ్య, తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి వి. విజయవర్ధన్ రాజు, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా



కార్యదర్శి రవికుమార్, బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు శ్రీకృష్ణయ్య, సీఐటీయూ సీనియర్ నాయకుడు కిల్లే గోపాల్, మునిసిపల్ యూనియన్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కమరలి, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, తెలంగాణ కోఆపరేటివ్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు తదితరులు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలను ఉపసంహరించుకోవాలని, ఇన్సూరెన్స్ రంగంలో విదేశీ పెట్టుబడులకు 100 శాతం అనుమతిని నిలిపివేయాలని కోరారు. రైతులకు భారంగా మారే విధంగా మోటార్లకు మీటర్లు అమర్చే



విద్యుత్ చట్ట సవరణను వెనక్కి తీసుకోవాలని పేర్కొన్నారు. విదేశీ బహుళజాతి సంస్థలకు లాభాలు చేకూర్చే విత్తన సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని, బ్యాంకుల విలీనంతో ప్రజలకు నష్టం కలిగించే విధానాలను నిలిపివేయాలని కోరారు. కార్మికులు, ఉద్యోగులు, రైతులు మరియు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. అదే రోజు ఉదయం 10 గంటలకు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుంచి మహా ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు, ప్రజాతంత్రవాదులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కర్ణాకర్ గౌడ్, శ్రీనివాసులు, ప్రశాంత్, సత్యనారాయణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# పోలింగ్‌కు సమగ్ర సిద్ధం... డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను తనిఖీ చేసిన కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 10. అఖండభూమి న్యూస్ :** మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణను దృష్టిలో పెట్టుకుని సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ కోసం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి మంగళవారం పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, భూత్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన కేంద్రాలను సందర్శించి అక్కడి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సదుపాయాలను కలెక్టర్ పరిశీలిస్తూ, పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఎన్నికల సామాగ్రిని ఎలాంటి లోపాలు లేకుండా అందించాలని అధికారులకు స్పష్టం చేశారు. చెక్‌లిస్టు ఆధారంగా పోలింగ్ నిర్వహణకు కావాల్సిన ప్రతి వస్తువు అందిందా లేదా అనే అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించుకోవాలని సూచించారు. సిబ్బంది నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరుకునేలా పర్యవేక్షణ కట్టుదిట్టంగా ఉండాలని ఆదేశించారు. ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్ల తరలింపులో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, సాయుధ పోలీసుల బందోబస్తుతోనే వాటిని తరలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే సంబంధిత ఆర్వో, స్పెషల్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, విద్యుత్, ఇతర మౌలిక వసతులు కల్పించాలని, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం లేదా అనవసర తప్పిదాలకు తావిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అందరూ అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఆర్డీవో నవీన్, మున్సిపల్ కమిషనర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కుమ్మరి సంఘం నాయకులు....



**ఆలేరు ఫిబ్రవరి 10. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొండ గ్రామానికి చెందిన కట్కూరి నరసమ్మ ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న కుమ్మరి సంఘం మండల అధ్యక్షులు గంగాధరి సుధీర్ కుమార్ నేతృత్వంలో మంగళవారం నాడు కుమ్మరి సంఘం నాయకులతో కలిసి నరసమ్మ నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మృతురాలి కుటుంబానికి కుమ్మరి సంఘం నిరంతరం అండదండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా విభాగం నాయకులు గంగాధరి శ్రావణ్ కుమార్, మండల కుమ్మరి సంఘం ప్రధాన కార్యదర్శి జివిలికపల్లి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు శనిగరం హరీష్, నాయకులు గంగాధరి సత్తయ్య, సాయి గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు పరమేష్, గుర్రంకొండ గ్రామ శాఖ అధ్యక్షులు కట్కూరి బాలస్వామి, నాయకులు బిక్షపతి, రామస్వామి, యాదగిరి, రాములు, ఎల్లయ్య, నరసయ్య, ఇస్తారి, చిన్న ఎల్లయ్య, స్వామి, బాలరాజు, ఆంజనేయులు, చిన్న బాలరాజు, విష్ణు, నాగరాజు, శివ, తిగుళ్ల బాలయ్య, గ్రామ శాఖ నాయకులు, మృతురాలి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమెన్ సేఫ్టీ భరోసా కార్యక్రమం

రేష్మ ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో
హాజరైన విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపకులు
హర్షం వ్యక్తం చేసిన కళాశాల ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్

**బెల్లంపల్లి ఫిబ్రవరి 10(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీడపీజీ కళాశాలలో మంగళవారం ఉదయం డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో కోఆర్డినేటర్ రేష్మ విద్యార్థిని విద్యార్థులకు ఉమెన్ సేఫ్టీ భరోసా కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. విద్యార్థుల పట్ల వారి యొక్క ప్రస్తుత నిజ జీవితంలో సమాజంలో ఏ



విధంగా నీళ్ల తొక్కుకోవాలి సేఫ్టీ ప్రికాషన్స్ అనేటివి ఏ విధంగా పాటించాలి కుటుంబీకులకు సమాజంలో ఇతరులకు తనదైన శైలిలో అవిధగాహన కల్పించడం కొరకు కళాశాలలో ఉమెన్ సేఫ్టీ భరోసా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ సూపర్డెంట్ పి శ్రీనివాస్ బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేసేయిబీడీ కంపెనీ యజమాని నితిన్ బాయ్ మృతికి సంతాపం



**కామారెడ్డి, జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 10 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ కర్ణాటక పలు రాష్ట్రాలలో దేశవ్యాప్తంగా దేశ ఈ బీడీ కంపెనీ తోపాటు వివిధ అనుబంధ కంపెనీలను స్థాపించి లక్షలాదిమందికి కార్మికులకు సిబ్బందికి ఉపాధి కల్పిస్తూ వారి కుటుంబాల ను ఆదుకుంటున్న దేశి బీడీ కంపెనీ యజమాని నితిన్ బాయ్ పూణే లో మృతి చెందడంతో కామారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు దోమకొండ మండల కేంద్రంలో గల దేశ బీడీ కంపెనీ సెంటర్లో మంగళవారం సెంటర్ పరిధిలోని కమిషన్ దారులు ప్యాకింగ్ స్టాప్, చాటన్ కార్మికులు నితిన్ బాయ్ మృతికి తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. లక్షలాది మందికి ఉపాధి కల్పించి వారి కుటుంబాలను ఆదుకుంటూ వారి పిల్లల భవిష్యత్తుకు బాటలు వేసిన నితిన్ సెట్ సేవలను కొనియాడారు. ఈ సంతాప కార్యక్రమంలో సెంటర్ మేనేజర్ భావిక్ బాయ్ తో పాటు ఆఫీస్ సిబ్బంది కమిషన్ దారులు ప్యాకర్లు చాలా స్టాప్ కార్మికులు పాల్గొన్నారు.

# గొంగిడి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన పలువురు

**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 10.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డుకు చెందిన కంసాని సంపత్, ప్రవీణ్, సింగం క్రాంతి, వంశీ, నరసింహ, సాయి, సూర్య, హరీశ్, ప్రశాంత్, టిల్లు తో పాటు సుమారు 50 మంది యువకులు



బిఆర్ఎస్ పార్టీకి ఆకర్షితులై మంగళవారం నాడు మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు, ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన వారికి బిఆర్ఎస్ పార్టీ కండువాలను కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటయ్య, నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.


# దుఃఖిత కుటుంబానికి అండగా గొల్ల బీరప్ప రూ.5 వేలు ఆర్థిక సాయం



**గండీడ్, ఫిబ్రవరి 10 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన మంగలి సాయిలు మృతి చెందిన విషయం తెలుసుకున్న స్థానిక నాయకుడు గొల్ల బీరప్ప కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన బాధిత కుటుంబానికి మనోధైర్యం కల్పిస్తూ రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. మృతుడి కుటుంబానికి ఈ క్లిష్ట సమయంలో అండగా నిలవాలని గ్రామస్తులను కోరిన ఆయన, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గండీడ్ బీఆర్ఎస్ పార్టీ జాయింట్ సెక్రటరీ బోడి వెంకటయ్య, గాజుల అంజిలయ్య, జి. రవీందర్ రెడ్డి, తోకలి వెంకటయ్య, తోకలి కృష్ణయ్య, బోయిని కృష్ణయ్య, మాడయ్య, చాపల్ హనుమంతు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పాకలగ్రామంలో "పాకాలబీచ్ ఫెస్టివల్"ప్రమోషన్ అవగాహన కార్యక్రమం.

**యర్రగొండపాలెం, ఫిబ్రవరి 10 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 14, 15 వ తేదీలలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని సింగరాయకొండ మండలంలోని పాకాల గ్రామంలో రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న"పాకల బీచ్ ఫెస్టివల్"ప్రమోషన్ లో భాగంగా ఈరోజు పొదిలి పట్టణంలోని జూనియర్ కాలేజీ గ్రౌండ్ లో ప్రమోషన్ ఈవెంట్ నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి,గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుమల అశోక్ రెడ్డి,మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు,రాష్ట్ర మారీ టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య,ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు,దర్శి టిడిపి ఇన్చార్జ్ గొట్టిపాటి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మరియు అతిథులు మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పాకల బీచ్ ఎంతో సుందరంగా ఉంటుందని ఈ బీచ్ ని రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తున్నామని, ఈనెల 14 మరియు 15వ తేదీలలో పాకాల బీచ్ లో పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు,హెలికాప్టర్ రైడింగులు,వివిధ రకాల బోట్లు అందుబాటులో ఉంటాయని ప్రతి ఒక్కరు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం 2కె రన్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు,పొదిలి మండల ప్రజలు పాల్గొన్నారు.

## రూ.6999లకే మోటో

# జీ 05 స్మార్ట్ ఫోన్ ఇవీ స్పెషికేషన్స్



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ మోటరోలా తన మోటో జీ05 ఫోన్‌ను భారత్ మార్కెట్లో మంగళవారం ఆవిష్కరించింది. మీడియాటెక్ హెలియో జీ68 ఎస్వోసీ ప్రాసెసర్ ఉంటుది. 18వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 5200 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంటుంది. 50 - మెగా పిక్సెల్స్ మెయిన్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ చేయడానికి 8- మెగాపిక్సెల్ కెమెరా ఉంటుంది. మోటో జీ05 ఫోన్ 4జీబీ ర్యామ్ విత్ 64 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.6,999లకు సొంతం చేసుకోవచ్చు. ఫ్లిప్‌కార్ట్, మోటరోలాఇండియా. వెబ్ సైట్ ద్వారా సొంతం చేసుకోవచ్చు. ఈ నెల 13 నుంచి ఆఫ్‌లైన్ రిటైల్ స్టోర్లలో లభిస్తాయి. ఫారెస్ట్ గ్రీన్, ఫ్లమ్ రెడ్ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. రిలయన్స్ జియో యూజర్లు కొనుగోలు చేస్తే రూ.2,000 క్యాష్ బ్యాక్, రూ.3000 వరకూ అదనపు ఓచర్ బెనిఫిట్లు, జియో యూజర్లు రూ.449 ప్రీపెయిడ్ ప్లాన్ పొందొచ్చు. మోటో జీ05 ఫోన్ 90 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటు, 1000 నిట్స్ పీక్ బ్రైట్ నెస్, కార్నింగ్ గొరిల్లా గ్లాస్ ప్రొటెక్షన్ ఉంటాయి. మీడియాటెక్ హెలియో జీ81 ఎక్స్‌ట్రీమ్ ఎస్వోసీపై పని చేస్తుంది. వర్చువల్ ర్యామ్ మరో 12 జీబీ పొడిగించుకోవచ్చు. కానీ ఫోన్ స్టోరేజీ మైక్రో ఎస్డీ కార్డు సాయంతో ఒక టిగా బైట్ వరకూ పెంచుకోవచ్చు.ఆండ్రాయిడ్ 15 బేస్డ్ హెల్లో యూఐ స్కిన్ వర్షన్ పై పని చేస్తుంది ఫోన్. మోటో జీ05 ఫోన్ 90 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 1000 నిట్స్ పీక్ బ్రైట్ నెస్, కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 3 ప్రొటెక్షన్‌తోపాటు 6.67 అంగుళాల హెచ్‌డీం (720ఐ1612 పిక్సెల్స్) ఎల్‌సీడీ స్క్రిన్ ఉంటుంది. 50- మెగా పిక్సెల్ మెయిన్ రేర్ కెమెరా విత్ క్వాడ్ పిక్సెల్ టెక్నాలజీ, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 8- మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి. మోటో జీ05 ఫోన్ 18వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 5200 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. డ్యుయల్ 4జీ ఎల్‌టీఈ, బ్లూటూత్ 5.0, ఎఫ్ఎం రేడియో, జీపీఎస్, ఏ-జీపీఎస్,గ్లోనాస్ గెలీలియో, వై-ఫై, 3.5ఎంఎం ఆడియో జాక్స్, యూఎస్బీ టైప్-సీ పోర్ట్ ఉంటుంది. సెక్యూరిటీకోసం సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్ ఉంటాయి.

## నకిలీ దస్తావేజులతో భూమిని కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.....

తహసిల్దార్, ఎంపీడీవోలకు వినతిపత్రం అందజేసిన సర్పంచ్ కరుణాకర్...





**తుర్కపల్లి ఫిబ్రవరి 10. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో మహిళా సంఘం భవన నిర్మాణం కోసం కేటాయించిన సర్వే నెంబర్ 77 లోని 150 గజాల ఖాళీ స్థలాన్ని గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామ పెద్దలు, మహిళలు, ప్రజలందరి సమక్షంలో చేసిన తీర్మానాన్ని ధిక్కరించి, గ్రామానికి చెందిన ద్యానబోయిన సత్యనారాయణ నకిలీ దస్తావేజులు సృష్టించి, స్థలాన్ని కబ్జా చేసినట్లు గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్, పాలకవర్గ సభ్యులు, గ్రామపుర ప్రముఖులు తాసిల్దార్ జల కుమారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గీతారెడ్డిలకు వేరువేరుగా ఫిర్యాదులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులుగా తమపై, అధికారులపై ఉన్నదని గుర్తు చేశారు. వెంటనే సంబంధిత విషయంపై పూర్తిస్థాయి విచారణ జరిపి, ప్రభుత్వ అధికారుల సంతకాలను, స్టాంపులను ఫోర్జరీ చేసి, మహిళా సంఘం భవన నిర్మాణం కోసం కేటాయించిన స్థలంలో అద్భుతాలు లేకున్న, ఉన్నట్లు సృష్టించి, కోర్టులను సైతం తప్పుదోవ పట్టించిన వ్యక్తిపై చట్టపరమైన విచారణ జరిపి, చర్యలు తీసుకొని మహిళా సంఘ భవన నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యనిర్వాహక అధ్యక్షులు ఎరుకల వెంకటేష్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ధ్యానబోయిన బొందయ్య, గుంటి మల్లేష్ యాదవ్, ద్యానబోయిన పోచయ్య, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు నల్లరాజు, ద్యానబోయిన నవీన్, గుంటి రాజు, తదితరులు పాల్గొన్నారు...

## నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేందుకు అన్ని చర్యలు తీసుకున్నాం

ఎస్పీ ఆకాంక్ష యాదవ్...






**ఆలేరు ఫిబ్రవరి 10. (అఖండభూమి న్యూస్):** నేడు జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని చర్యలు తీసుకున్నామని ఎస్పీ ఆకాంక్ష యాదవ్ తెలిపారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న ఎన్నికల కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆలేరు, యాదగిరిగుట్ట మున్సిపాలిటీ ఎన్నికలలో సమస్య ఆత్మక ప్రాంతాలను గుర్తించి, అదనపు సిబ్బందిని కేటాయించామని అన్నారు. ఈ ఎన్నికల పర్యవేక్షణ కోసం ఆలేరు, యాదగిరిగుట్ట మునిసిపల్ కేంద్రాలలో ఒక డిఎస్పి, ఇద్దరు సిఐలు, ఐదుగురు ఎస్సైలను కేటాయించి, పెద్ద సంఖ్యలో పోలీసులకు సిబ్బందిని తరలించినట్లు వివరించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఉల్లంఘించిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు పోలీసులకు సహకరించి, ప్రశాంత వాతావరణంలో జరుపుకునేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట డిఎస్పి శ్రీనివాస్ నాయుడు, ఆలేరు సిఐ యాలాద్రి, ఎస్సై వినయ్, ఇతర పోలీసు సిబ్బంది, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు....

## శాంతియుత వాతావరణంలో ఎన్నికలను జరుపుకుందాం

ఆలేరు మున్సిపల్ ఎన్నికల ప్రత్యేక అధికారి కృష్ణారెడ్డి...








**ఆలేరు ఫిబ్రవరి 10.(అఖండభూమి న్యూస్):** ఎన్నికలను ఎలాంటి భావోద్వేగాలకు గురికాకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకునేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఆలేరు మున్సిపల్ ఎన్నికల ప్రత్యేక అధికారి, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి కోరారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆలేరు మున్సిపాలిటీ ఎన్నికల సామాగ్రి పంపిణీని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పోలింగ్ సిబ్బందికి బ్యాలెట్ బాక్స్ లను, ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేశారు. ఎన్నికల సిబ్బందిని బస్సుల ద్వారా వారి పోలింగ్ స్టేషన్కు తరలించడం జరిగింది. పోలింగ్ స్టేషన్లో ఏర్పాట్లను పరిశీలించి, తగు సూచనలు చేశారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులందరూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఎటువంటి నిర్లక్ష్యం వహించకుండా ఎన్నికలు విధులు సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. ఓటరు సీరియల్ నంబర్ కొరకు వార్డుకు సంబంధించిన పూర్తి ఓటర్ల జాబితా కాకుండ పోలింగ్ బూతుల వారిగా ప్రచురించబడిన సంబంధిత ఓటర్ల జాబితాతో పొలింగ్ ఏజెంట్లు హాజరయ్యే విధంగా తగ్గు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ జిల్లా ఎన్నికల అధికారి మరియు కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి, రిటర్నింగ్ ఆఫీసర్లు వి ఆంజనేయులు, ఎం సత్యాంజనేయ ప్రసాద్, పి అనురాధ, హేమంత్ కుమార్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు దూడల వెంకటేష్, ఏం తిరుపతి రెడ్డి, కే ఉమా శంకర్, ఎస్ సత్తిరెడ్డి, సిహెచ్ ఉదయ్ కుమార్ మున్సిపల్ మేనేజర్ బి జగన్ మోహన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు...

# ఇక వెండి ఆభరణాలపై కూడా హాల్‌మార్కింగ్!

ఆ దిశగా చర్యలు తీసుకుంటున్న కేంద్రం




వెండిపై కూడా హాల్‌మార్కింగ్‌కు సిద్ధమవుతున్నది కేంద్ర ప్రభుత్వం. ఇప్పటికే బంగారు, ఆభరణాలపై హాల్‌మార్కింగ్ విజయవంతంగా పూర్తికావడంతో కన్స్యూమర్ల నుంచి వస్తున్న డిమాండ్‌తో వెండితోపాటు వెండి కళాఖండాలపై కూడా హాల్‌మార్కింగ్ తప్పనిసరి చేయాలనే ప్రతిపాదన తెరపైకి వచ్చింది. దీంతో వీటిపై కూడా హాల్‌మార్కింగ్‌ను బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బీఐఎస్) అమలు చేయాలని కేంద్ర ఆహార, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోష్ సూచించారు. వినియోగదారుల నుంచి డిమాండ్ అధికంగా వస్తున్నదని, దీనిని వెంటనే అమలులోకి తేవాలని 78వ బీఐఎస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి వెల్లడించారు. ఇప్పటికే ఈ దిశగా పనులు ప్రారంభమయ్యాయని, బీఐఎస్ ద్వారా వాటాదారులతో సంప్రదింపులు, సాధ్యాసాధ్యాలపై పరిశీలించిన తర్వాత ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుంటుందని మంత్రి వ్యాఖ్యానించారు. వెండిపై హాల్‌మార్కింగ్‌పై వాటాదారుల నుంచి, అటు కన్స్యూమర్, ఆర్నమెంట్ డీలర్ల నుంచి సమాచారాన్ని సేకరించాలని బీఐఎస్‌కు మంత్రి సూచించారు. దేశవ్యాప్తంగా అమ్ముడవుతున్న ఆభరణాల్లో 90 శాతం హాల్‌మార్కింగ్ కలిగినవని, 44.28 కోట్ల బంగారు ఆభరణాలు హాల్‌మార్కింగ్‌తో తయారైనవి అమ్ముడయ్యాయని మంత్రి చెప్పారు. దీనిపై బీఐఎస్ డైరెక్టర్ జనరల్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ..వచ్చే మూడు నుంచి ఆరు నెలల్లో వెండిపై హాల్‌మార్కింగ్‌ను అమలులోకి తేవడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. వెండి నాణ్యతను గుర్తించే విధానంపై ఇప్పటికే పలుదఫాలుగా చర్చలు జరిపినట్లు, ఆరు డిజిట్ అల్ఫాన్యూమెరిక్ కోడ్ కలిగిన నంబర్‌ను ప్రింటింగ్ వేసి ఇవ్వనున్నట్లు చెప్పారు. జూన్ 2021లో ప్రవేశపెట్టిన గోల్డ్ హాల్‌మార్కింగ్ విజయవంతంగా అమలు చేయబడుతున్నదని, ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 361 జిల్లాలను కవర్ చేయగలిగామన్నారు.

# బ్రహ్మగుండంలో వన సంరక్షణ కరువు

- కొన్ని ఏళ్ల చరిత్ర ఉన్నటువంటి వృక్షాలకు వైరస్...
- కనుమరుగవుతున్న వృక్షాలు...
- ఒక్కో వృక్షానికి ఒక్కో మహిమలు..
- చరిత్రలు కనుమరుగయ్యే అవకాశం..
- పట్టించుకోని ఆలయ అధికారులు..











**వెల్దుర్తి ఫిబ్రవరి 10( అఖండ భూమి న్యూస్) :** వెల్దుర్తి పట్టణానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో వెలసిన కామేశ్వర సహిత బ్రహ్మేశ్వర స్వామి ఆలయం వెలసింది. ఈ ఆలయానికి కొన్ని దశాబ్దాల చరిత్ర కలదు. ఈ బ్రహ్మేశ్వరుని సన్నిధిని నందు కొన్ని దశాబ్దాల నుండి ఉన్నటువంటి వృక్షాలు నేడు పోషణ సరిగలేక వైరస్ సోకి వృక్షాలు శిథిలం అవుతున్నాయి. ఈ వృక్షాలకు సక్రమంగా పోషణ లేకపోవడంతో పచ్చదనం లోపిస్తుందని భక్తులు వాపోతున్నారు. వృక్షాల యొక్క పచ్చదనం లేకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. బ్రహ్మగుండం క్షేత్రం నందు వృక్షాలకు ప్రత్యేకమైన చరిత్ర కలదు. ఈ వృక్షాల మీద నుండి ప్రమాదవశాత్తు క్రింద పడితే బ్రతికిన చరిత్ర లేదని చరిత్ర ఆనవాలు తెలుపుతున్నాయి. ఈ బ్రహ్మేశ్వరుని సన్నిధి నందు సర్పాలు కాటు వేసిన ఎటువంటి ప్రాణాపాయం లేదని నాటి నుండి నేటి వరకు భక్తుల యొక్క నమ్మకంగా కొనసాగుతుంది. అదేవిధంగా బ్రహ్మేశ్వరుని పాత కోనేరు నందు నీరు సమృద్ధిగా ఉన్న సమయంలో నీటి మీద దేవకన్యలు కోలన్నలు ఆడుతుండేవారని చరిత్ర ను భక్తులు తెలుపుతున్నారు. వృక్షాలను సంరక్షణ కలిగించి కాపాడాల్సిన బాధ్యత ఆలయ అధికారులకు ఉందని మండల ప్రజలు కోరుతున్నారు. వృక్షాలను సంరక్షించకపోతే ఆలయ చరిత్ర బ్రహ్మేశ్వరుని మహిమలు కనుమరుగయ్యే అవకాశాలు లేకపోలేదని భక్తులు వాపోతున్నారు. ఎన్నో దేవస్థానాల కన్నా మేలైన దేవస్థానం బ్రహ్మగుండ క్షేత్రమని కొనియాడుతున్నారు. ఇక్కడ బ్రహ్మేశ్వరుని మహిమలు గురించి భక్తులు మండలంలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఈయన మహిమలు భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఆచరిస్తారు. బ్రహ్మేశ్వరుని సన్నిధి నందు ఉన్నటువంటి వృక్షాలను రక్షించి వృక్షాల యొక్క మహిమలను చరిత్ర నుండి కనుమరుగు కాకుండా కాపాడాల్సిన బాధ్యత ఆలయ అధికారుల పైన ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.

# వెయ్యి కోట్లతో చిప్‌ల తయారీ కేంద్రం

రాష్ట్రంలో ఏర్పాటుచేయడానికి ముందుకొచ్చిన పీటీడబ్ల్యూ

సెమీకండక్టర్ పరిశ్రమలకు అవసరమైన విడిభాగాలు, ఆటోమేషన్ పరికరాల తయారీ సంస్థ పీటీడబ్ల్యూ..హైదరాబాద్‌లో రూ.1,000 కోట్ల పెట్టుబడితో తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. ఈ భారీ పెట్టుబడితో ఏర్పాటు చేయతలపెట్టిన ఉత్పాదక కేంద్రం మొదటి దశకు తాము సిద్ధంగా ఉన్నట్లు పీటీడబ్ల్యూ ఆసియా విభాగ ఎండీ టార్ స్టైన్ సెయ్ ఫ్రైడ్ పేర్కొన్నారు. ఈ యూనిట్ ఏర్పాటునకు సంబంధించి సోమవారం సచివాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో ప్రత్యేకంగా సమావేశమై వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..సెమీ కండక్టర్(చిప్)ల తయారీ, దాని అనుబంధ పరిశ్రమలకు అనుకూల వాతావరణం హైదరాబాద్‌లో ఉన్నదని వెల్లడించారు. పరిశ్రమ ఏర్పాటు చేసే పక్షంలో ప్రభుత్వ విధానాల ప్రకారం రాయితీలు, ప్రోత్సాహకాలు అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. ఇకడ నైపుణ్యం కలిగిన మానవ వనరులకు కొదవ లేదని, సరైన ప్రతిపాదనలతో వస్తే తమ ఆహ్వానం ఎప్పటికీ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో సంస్థ స్థానిక భాగస్వామి బార్ ట్రానిక్స్ ఎండీ విద్యాసాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

